రిజిష్టరు నెం. యం. 3289 విడిప్రతి ఒక అణా రిజిష్టరు యర్. నెం. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ జనవరి ౨౧ వ తేది ౧౯౩౭ గురువారము అర్ధ సం॥ చందా ౩

త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౧ { శా శ ౧౮౫౮ = శ్రీధాతసం॥ పుష్యశు॥ ౯ గురువారము = ౧౯ ఇస్ఫందారు ౧౩౪౬ ఫ } సంచిక ౨౦

మొన్న డిసెంబరు ౧౧ మొదలు ౧౭ వరకు మహబూబునగరు జిల్లా షాదునగరంలో జరిగిన అయిదవ ఆంధ్రమహాసభ మొత్తముమీద జయప్రదముగ జరిగినదని చెప్పవచ్చును కాని ప్రతినిధులలో ౨౦ వరకు వేరభిప్రాయముగలిగి నవారు లేకపోలేదు అభిప్రాయభేదమునకు గారణమయిన విషయములు స్వల్పములయినను నట్టివానిబాధ్యతను స్వీకరించిన ఆహ్వానసంఘమువారికి ప్రోసిపేయదగినవికావు- అయినను నీయేటిసభకు ప్రత్యేకలక్షణములు, చాలముఖ్యమైనవి కొన్ని గలిగినవి. వాటినిగూర్చి ముఖ్యముగ తెలుపదగియున్నది.

దేశభక్త నగరము

నిరంతర దేశజనహితైషులును, సేవాతత్పరులును, కీర్తిశేషులునైన దేశభక్త, ధర్మవీర వామన నాయకుగారి స్మరణార్థ మాంధ్రమహాసభవారు మొట్టమొదటనైన నగరమునుజూపజాలిరి. శ్రీ॥ శే॥ ఆసేవాప్రశంసల నిరూపముగ ఆంధ్రులపక్షమున గావించిన ఆహ్వానసంఘమువారెంతయు కృతజ్ఞులు.

నగరనిర్మాణము

నగర నిర్మాణమునకు వలసిన సామగ్రిని సేకరించుటలో ఆహ్వానసంఘమువారికి చాల శ్రమయయినటుల గన్పించును. కొన్ని శమనుదగినటుల సామగ్రి లభించినటుల దోపదు. స్తంభములు, వాసములు, వెదురులు, తడకలు వంటివి యొక్కటి కోరదగినవికావు. అంతటి మంటపభారము భరించిన యవ్వానినిజూచిన, నే ప్రమాదమునజరగక సభలుగడచిపోయినందుకు సంతసించవలసియున్నది. మంటము పైకప్పు మూసుకొరిగ ప్రసారము సెనుకుగా నిరోధింప వీలుపడలేదు. సభావర్గలకు రారయే కర్మ సాక్షి- సంలకుమందు [illegible] ఆహ్వాన సంఘమువారిపైని [illegible] సభాదినముల లో [illegible] సంచరించెను [illegible] పొయింత నము] నడిచిన కొన్ని కప్పుతడకలకు చాపలు గానివిపోయెను!

ప్రతినిధులకు [illegible] మంటపము మొదలయినవి [illegible] ఉపయోగింప [illegible] వస్తువులు [illegible] సభావంతరమని [illegible] గానిచ్చును కావున [illegible] యమున [illegible] రు నివాస [illegible] మండెనని నిపురకులు [illegible]

ప్రతినిధులు [illegible] సభావ [illegible] కాని నిర్మింపు డినవి [illegible] డు బహుళులో సంపుటియు నుంపవలసినదియు ప్రతినిధులు మొగలయినవారు [illegible] అలాగే, [illegible] వైనునిచింది మహా [illegible] మహాసభ సభాస్థానము [illegible] సభా [illegible] భాగ్యనగరమునకు [illegible] నటు [illegible] కొరి

[illegible] లో నొక సమాధి మహాశయునికిపా [illegible] చూపించెను సభావాస్తలవినుట

ఆంధ్రమహాసభా ముచ్చటలు

(సాక్షి)

యందాసక్తులయిన నొకరు వారిని మందలింపగా, "ఎవరిష్టమువచ్చినటు వారుండుటకుగాక యింతదూర మెందుకియ్యా వచ్చినదని" తనజన్మహక్కును రక్షించుకొనినాడు-

పారిశుద్ధ్యము

దేశభక్తనగర మొక పెద్దయొత్తైన మైదానమున చారిత్రక ప్రసిద్ధమయిన ఫరఖునగరము కోటప్రక్కన చక్కగా నిర్మింపబడినది. మంచి ఆలోచనతో మితవ్యయసాధ్యముగ ప్లానులు, శ్రీయుత బసవరాజుగారిచే నేర్పాటుచేయబడినవి- కాని యింతజనము [సుమారు ౨౦౦౦] రాకను అంచన వేసికొనిన, ఆహ్వానసంఘమువారు నిత్యము దేశభక్తనగరము వీథులనూడ్చుట కేర్పాటుచేయవలెనుగన్పడినది. గడ్డి, కాగితములు చెత్త వీథులనిండ పడియుండెను. పెనుపువీనెలు, తడకపుల్లలు పాదరక్షలులేక యావలికి వచ్చువారిని బాధింపకపోలేదు. జనసందర్భము గల గుహోటుల పారిశుద్ధ్యావసర మెంతేనిగలదు. రాబోవు మహాసభాహ్వానసంఘమువారు గమనింతురుగాక!

మంటపాలంకరణము

ఆహ్వానసంఘమువారు సభామంటపాలంకరణమును పారునలంచిన విధమున బూర్తిచేయజాలకపోయిరని సింహద్వారమును, సభోపన్యాసవేదిలు తెలుపుచుండెను. సమయమో, తిగ్గిచిత్రికారులసాయమో లభింపమికారణమని యూహింపదగియున్నది నీలవాక్యావళిపటములు మరియు ఎరళముగా ప్రదర్శింపదగియుండెను. రంగుకాగితముల కత్తిరింపులు, చిత్రపటములు చాలకొంతపడి మంటపమువెలితిగానుండెను. కేంటికినిండు గామండే చూపరుల హృదయములందు పవిత్ర భావస్ఫూర్తిగలిగింపజాలి [illegible] చిత్రకళ అదులవనే యలంకరణము [illegible] రచింపదగియుండెను. సరమిట్టి సమ [illegible] యంవెంతేనిగలదు.

పేటి వసతులు

ఉదారహృదయులైన నగర లక్షణాలలో కొంటపయను [illegible] వేయించిరి. ఆహ్వానసంఘమువారు ఇయ్యది వ్యయాధిక్యాంశమయ్యేగాని నీటివసతులేమియు గల్గింపకపోయెను యంత్రమున వేసిపోయెను. చుట్టుప్రక్కలదిగుడు బావులలోనినీరము అరు ఆలముగడియూటినదియు, మిక్కిలి కలుషితములునగు జలమును పడియున్నైనను [illegible] కలాయిలబోయింపెట్టిరి ఒసల [illegible] యందు జలమ సలలోని [illegible] పనికిరిపరిగా సరిపోకండడిది ఆకొలభో [illegible] బయటాబాయాలముగలవను పెక్కువాహాపేటితుల యొక్క కలుషితజలముల ప్రాగినాకి కల్మిషవి

మర్యాదాతీతమయిన కాఫీపానముశేయుచుండిరి. స్నానములకుష్ణోదక మేర్పాటు గావించిరి. కాని ఒకదగ్గరితోటలో గావింపబడిన స్నానపుటేర్పాటు లెటులున్నను, అచట స్నానశాలయొద్దికి తేనముసుజూచి యాశ్చర్యపడవలసి వచ్చినది. హోటలోలి ఒకహౌజులోనీరు నింపబడినది.అయ్యది క్రొమటకుపయోగము గాదగినది. కొందజాలస్యమును సహింపనివారు ముందువారిబట్టలను దానిలోనుదికి పిండసాగిరి. వారినిజూచి నమరికొందలు శీతజలస్నానమునకు సాహసించిరి. ఇదిగనునించిన యింకకొందఱు ముఖప్రక్షాళనము చేయుచు గర్గ్యూలములో నికని ప్రవేశ్యాపించి నటిలోగక్కుచుండిరి. ఇదిటులుండ బావికొకనుప్పై చుట్టుప్రక్కలనున్న దిగుడుబావుల నాశ్రయించినారు.మిగిలిన వారు అప్రాంతముల నీటిలోమునిగిన స్నానఫలము దక్కదనుకొనినవారు పశ్చిమమునకుదిదికి తృప్తిపడసాగిరి. ఈపరిస్థితులలో ఆప్రాంతులకుగలిగిన యిగస్థాట్లు చెప్పనక్కరలేదు! ముందు మహాసభా ప్రతినిధులు సహాత్రితను విశువదుం ము గాక!!

వెలుతురు

[illegible] నగరమున నీయేటి ప్రత్యేకతయు, విద్యుచ్ఛక్తి దీపములు జనలలో, మంటపమున నీ హద్వారమున ప్రదర్శనమందిరములలో, దుకాణములందు వంటశాలలో నువారమున దీపములేర్పాటుచేయబడినవి. దీపములు మాత్రము మొత్తముమీద తృప్తికరముగనే పనిచేసినవి. కాని యొకొక్కపుడు ఆత్మస్వరూపజ్ఞానముగల్గినటుల క్షణప్రాయములయ్యెడివి. దీపములన్నియు వెలుగుచుండ దూరమునుండి [illegible] వీక్షించినవారు తిన్మనోహర దృశ్యమునుజూచి హైదరాబాదు హూసేన్‌సాగర్ రాత్రిం [illegible] కొనకపోరు!

స్వచ్ఛంద సేవకులు

సేవాసక్తులయిన హైదరాబాదు రెడ్డివిద్యాలయ [illegible] బాలకులు మూడునినముల [illegible] శ్రీయుత రామచంద్రారెడ్డి సేర్పాటు [illegible] తమప్రత్యేక శిబిరములు [illegible] ప్రాంతవిశ మొకటి స్థానిక [illegible] వ్యాయామ [illegible] ముసగి [illegible] కృష్ణ ప్రమనింకొండ ఆనాథాలయ [illegible] కొందఱు సేవకుల గొనివచ్చిరి, కాని వీరందఱును ఒక్కరినాయకత్వమున ఉన్నటులగాని,ఒక్కరినుండి మహాసభావ [illegible] క్రమశిక్షణు బొందినటుల గాని గనుపించదు ఉత్సాహము, దీక్షమాత్రము వారలలో గానిపించవలసి యున్నది. సేర్పాటు ఉద్యమము [illegible] విధానమునవలెనే పట్టాలుబోలిగి నడవజాలని తెలుపుటికి. ఉద్యమమువ లనిగల్గిన ఉత్సాహోద్రేకములు సేవాసక్తిని జ

నోపయోగకారిగ మార్చవలయునని బాలురకు ప్రత్యేకశిక్షయవసరము సేర్పాటు ఉద్యమోపయోగ పరిస్థితులు మహాసభావసరములువేరు కాని కొన్ని ఉభయసామాన్యమయిన యంశములు లేకపోలేదు. నరచించి చెప్పగలసేవకేము న మహాసభావసరములు అనుభవమునను రాగా [illegible] కాలములో తమను గుర్త్యాసేవను ప్రారంభించిరి కానివారలకుండవలసిన నమ్రతయు, శాంతతయు, కష్టసహావళిలమును, దీక్షయు నభోధితములయి యుండెను. ఈపరిస్థితులలో వారిసేవయె తయు గాని యాడదగినది.

హైదరాబాదు రెడ్డివిద్యార్థివసతిగృహ బాలభట దళముగాక సమీప [illegible] లనుండి సేవార్థమువచ్చిన అశిక్షితులైన స్వచ్ఛందసేవకులునుగలరు. సభ జరుగుసమయమున వీరలెచ్చట నిలువవలయునో,యెటుల [illegible] యునో యెరుగకపోయిరి. సభ్యులనెటుల సంబోధింపవలయునో యంతకన్న జే [illegible] వారు సేవకులను మాట వారు బాగుగ్రహించినటుల దోపదు. ఒక ప్రత్యేకమస్తు, ఒక బాడుగుపాటికరయు, ఒకవిధిపట్టియు ధరింపనిచ్చి వారి ప్రవర్తనమునుగూర్చి విస్పష్టముగ బోధయు, శిక్షయు వలసినంత జరుగనందున కొన్ని కొన్ని సందర్భములందు సభ్యులు నొచ్చికొనుకటుల నడచిరి. వారల దోషమేమి?

ప్రేక్షకులు

ఆహ్వానసంఘమువారు ప్రేక్షకుల [చూడ వచ్చువారల] కేమియు ప్రవేశరుసుమేమియు నిర్ణయింపలేదు. అందువలన ద్వారరక్షకులయిన వాలంటీరులను త్రోసికొని, చిల్లరజనమంతయు గుంపులుగట్టుకొని సభామంటపమున ప్రవేశింపసాగిరి.సభలోతరుచు సద్దుమిక్కుటముగ జరుగుచుండెడిది. అచ్చటచ్చట నిలుపబడిన వాలంటీర్లు వారల నిశ్శబ్దముగ నుంపజాలకపోయిరి సభావేదికనుండి యొకరు సభలోని గోలనుమించి నిశ్శబ్దముగనుండ అరచుచుండవలసెను. ప్రసంగముండైనను చేతివచ్చి సదలనిది శ్రద్ధ గలుగునుగదా!

కాని రాత్రియంతయు శిబిరములచుట్టును తిలవరితనము చేయుటయందును, గంటలు కొట్టుటయందును నేమరకుండుటకు [illegible] యుండిన నెట్టికొత్తయమయిన [illegible] కలుగుచునెట విస్మృత మొనది

ప్రతినిధులు కొన్ని పరమ్ముస్పనటి [illegible] పిమ్మట వారివారి సామానంతయు [illegible] లోవేసి వాలంటీరులు శిబిరములకు గొనిచ్చిరి. సామాను వెంటనుండి తమవసలలోనికి కేర్పించుకొనినవారుదప్ప యూరేగింపులోనుండి ఆరువాత వచినవారల కేనినవారు తమసామానులకు చాలగా [illegible] వెదకము చేయుచుండిరి. నియమములేక [illegible] చినసామానులు [illegible] నిద్రిదరునకు సామాన్యరకమైన్ల పనిచేయునాను [illegible] గుర్తులు వంపాదించుకొని, యేనియు మేలంచుంతసించినవారు కొందర నేస్తమసులు. పెక్కుర [illegible] కొనినకుప్పులవాలంటీరులు [illegible] జాగరూకతతో గాపాడియుంచి మొనదిని వారలకందజేయుచుండిరి.

భోజన సదుపాయములు

వీటిని ఆహ్వానసంఘమువారు బాహాంశ్యమున గావించిరి సభాముందె సమంతభోజనశాల నిర్మించిరి అచటి ప్రతినిధిజనము సుఖముగనొక్కొమారుగ భుజించి పోగలుగుదురు పదార్థములు రుచికరముగ వండజాలిన వంటలవారిని నియమించిరి అటులయ్యును పెక్కురు తృప్తినిజూపలేదు భోజనశాల శిబిరావరణమునందు లేకపోవుట యొక్క కారణము అందువలన చూడవచ్చిన చిల్లరజనమంతయు సభాచర్యలందు శ్రద్ధగైకొనకపోయినను భోజనశాలను ముట్టడింప మరువలేదు కొలదివాలంటీరులీయొత్తిడి నాపలేకపోయిరి ప్రేక్షకులకు భోజనముపెట్టు యభిప్రాయము మంచిదిగాదను యభిప్రాయము కాదు కాని యొక్క నిర్ణయము లేనిచో నే యుద్దేశ్యముతో నేర్పాటులు చేయబడినవో యా యుద్దేశ్యమే సరిగ నెరవేరజాలదని సూచన ప్రేక్షకులకును సభాప్రవేశరుసుమును చెల్లించినవారికి భోజనము పెట్టవచ్చును నియమమునకు లోబడని జనమునకిడినచో ఆహ్వానసంఘమువారలెంతలో వేనవేలు చుట్టుప్రక్కలనుండి రాకుందురా? అన్నదానముగాక సభావిజయముద్దిష్టాశయముని మరువరాదు సభాపద్యతే ప్రాముఖ్యమునిచ్చినవారు మాత్రము భోజనములా సమయమున కందేనిగావించుకొనిరి కాని చెల్లించినరూపాయిరుసుమునకు నష్టము గాకుండ పప్పుభప్పళమైనను తేతామని వచ్చిన ప్రతినిధిలెక్కులుంగొన్న మహాశయులు లేకపోలేదు ఆ భోజనప్రియప్రతినిధులో వరించిన యల్లరియు అడిదవిస్ఫురములను బయటపడినందుల ఆహ్వానసంఘమువారి యత్యంతసహనశీలమేతార్కాణము

ప్రతినిధుంటికెక్కట్లు లెక్క యున్నను ప్రేక్షకుల లెక్క వీలులేనందున ప్రతినిధుల వంటకములు ప్రేక్షకులారగింప, ప్రతినిధులకు బునః ప్రయత్నములు జరుగుచుండెను ప్రయత్నమునకొక లెక్క యుండెగలయునుగదా!

సందర్భమును సహింపని భోజనప్రియులు పెలితిండిరనికొని గంభీరించినవారికి సౌకర్యము గలిగినదని నేనంగీకరింపను ఒకప్రణాళికయు నొకలెక్కయు నొకసమయము ననుసరింపక యే ప్రయత్నమును విజయవంతము గానేరదని తెలియవలయును

అభివృద్ధిపక్షము

పుట్టిపెరిగి యెంతకాలమయ్యెనో ఆశయోద్దేశ్యము లెవ్వియో నియమనిబంధనలెవ్వియో ప్రత్యేకసాధనీయాంశమేద్దియో తెలియదుగాని ఆయిదవాంధ్ర మహాసభా ప్రత్యేకతను నిది యొక్క లక్షణమయ్యెను ఏద్దియోలున్నను నీపక్షమున అభివృద్ధికాములయిన యువకులు పెక్కురుగలరు వారాచరించిన ప్రజాసేవ వారి వారిఖాతాలలో నెంతి జమయున్నదో వారి భవిష్యత్ప్రణాళిక యెట్టిదో వారినాయకులింకను ప్రకటింపవలసియున్నది విషయనిర్ణయ సభకుముందు హైదరాబాదు సికింద్రాబాదు సభ్యత్వముననుగూర్చి ముచ్చటించుచు, "మేమెచ్చటపనిచేయుచున్నామో యేమిపనిచేయుచున్నామో మీరెరుగకపోవచ్చును కాని యాపూర్వసభ్యులు మాకిష్టములేదు వారిస్థానమున మాయువకులతోనివారుండవలయును" అని గర్జించినారు "గోల"గారు స్థాయిసంఘసభ్యత్వమునకొపక్షమువారిలో గొందరెంతయో యాశతో "గిరి"గారిని, "ప్రో వేం,రావు"గారిని సూచింపగనే వారిరువురును వారినిరాకరణమును వెంటనే ప్రకటించిరి

స్త్రీల వారసత్వపుహక్కులగూర్చిన తీర్మానమునకు వ్యతిరేకముగ "కం స మూర్తి" గారు కల్పిగడతానన్నారు కాని "కృష్ణశర్మ"గారతిమిమూచి "అభివృద్ధిపక్షం" పట్టయునులాగేస్తాము నీవట్లా మాట్లాడితేనన్నారు ఏమోకాని "కం స మూర్తి"గారు మాటమర్చిలో ఊరకనటులాగి సమితపడ్డారు

[అయితే "బాడి"వేదికెక్కలేదండి కి "స్త్రీలకు దాయాంశము తగదన్నారు ఎందుకయ్యాలంటె "వాడికి బుద్ధేవ్వాలామా ఒప్పుకున్నాము ఏదో భర్తసొమ్మునకు హక్కువస్తుంది లేకపోయినా వారింకేవదనో" అని ఏదోతలపునకువచ్చినటుల, యేదో భయంకరదృశ్యము జూచినటులా పాదమస్తకములు కంపింప వేదికనుండిదుమికిరి-"భాజీ"బాగా ఉడికినను సభ్యులు వద్దంటెవదన్నారు సాన్యాపము అయితే "భాజీ అభివృద్ధిపక్షమువారుగారు]

ఇక "రైతులకు చాలముఖ్యమయిన తీర్మానము ప్రవేశపెట్టబడునని అధ్యక్షులు ప్రకటించినారు పనిముగిసినటుల "అభివృద్ధిపక్షం" వారిద్దరును గుఱుతప్ప అందఱును సభామందిరమును "ప్రాతవారికే" వదలివైచిపోయినారు

ఉపన్యాసకులు

తీర్మానములనుపపాదించుపట్లను, ఆమోదించుపట్లను అయాయంశముల బాగుగ సుబోధకముగ, సవిమర్శకముగ సభ్యులకునివేదించుటకవసరము పెక్కురుపన్యాసకులు విషయమునకు దగినటులుపన్యసింపగలిగినటుల గన్పింపదు అనుభవశాలురయినవారినే తీర్మానముల ప్రవేశపెట్టుటకు నిర్ణయింపదగియుండెను ముఖ్యతీర్మానములగూర్చి విషయసాకల్యమవగాహనయే గాలేదని పెక్కురుసభ్యులు మొఱలిడిరి విషయతత్వమెఱిగినవేగాని సభ్యులువోటుచేయుటలో తమవిమర్శనవినియోగింపజాలరు

ఓటులు

అయినను సభ్యులుతమ బాధ్యతనెఱుగిక, ఓటిచ్చిరని చెప్పవీలులేదు ఓటులకై చులుకుగా ప్రచారము జరిగినది ఉభయపక్షముల యుపన్యాసకులు తత్పూర్వభూతికులును సభ్యులలో వలగడలిజేరి, వారికిదెలిపి ప్రచారముజేసి ఓటులు సంపాదించిరి సభ్యులును బాధ్యతలను విడచిరయే, "నిర్బంధప్రాథమికవిద్య"ను సర్కారువారి పైనుంచు సవరణను, "స్త్రీలదాయభాగము"నకు వ్యతిరిక్తముగను ఓటిచ్చిరి ఓటులకై పార్టీలవారు మఱికైనప్రచారము పటుదలతో చేసినదిప్రజేసెదియు స్వైదకముహాపక్ష ప్రత్యేకలక్షణ మనవచ్చును

సభ్యులు

మొత్తముమీద మిక్కిలియోపికతోడనువాదప్రతివాదములు సమబుద్ధితోడను విని, అధ్యక్షులవారియాజ్ఞ సాధారణముగ తలదాల్చుచుండిరి

అధ్యక్షులు

మిక్కిలి సహనభావము, న్యాయశీలము, నిపుణతయు జతపరచి తమయొక్కటగల (3-ట-1) తీర్మానములన్నింటిని క్రమముగోర్చి పరిష్కరింపజేసిరి అనేకసందర్భములందు కాఠిన్యము వహింపదగియుండియు దమయధికారమును వినియోగింపకుండిరి అధ్యక్షపీఠమునుండి ప్రవేశపెట్టబడిన తీర్మానములన్నియు ప్రాతికూల్యములేక యేకగ్రీవముగ నంగీకరింపబడెను

ఆరవాంధ్రమహాసభ

నిజామాబాదు జిల్లావారాహ్వానించిన ప్రముఖులలో శ్రీయుతులు భూమిరెడ్డి సుబ్బారెడ్డిగారు వారిప్పటినుండియు పనిప్రారంభించవలసిన ద్రవ్యసంభారములేగాక మనుష్యసహాయముగూడ తగినంత సేకరింపవలయును ప్రయత్నమిచ్చుటకలవారికి కష్టములేదు కాని కాయకష్టము బాధ్యతాస్వీకారము చాలకష్టము కావున ఆహ్వానసంఘమును సృష్టించుట, ద్రవ్యసముపార్జనము చేయుట, మంచితావును నిర్ణయించుకొనుట, అవసరముల ముందుగనే గ్రహించుట, కార్యప్రణాళిక నేర్పాటుచేసికొనుట, కార్యభారవిభజనము గావించుకొనుట, వస్తుసామగ్రినిజేర్చుట ఇంతకుముందీపత్రికలో సూచింపబడిన లోపములు రాకుండ కట్టుదిట్టముతో నడుపవలసియున్నది కావున మేల్కొనుడు లెండు!!

—

బహిరంగవిజ్ఞప్తులు

యాదగిరిగుట్టపైన ఉత్సవములో యాదగాండ్రదోపిడి

శుభపవిత్రమైన దేవస్థానములో పంచమహాపాతకములలో నొకటియగు (గుండుటెటు)జూదమునకు అనుజ్ఞయిచ్చుట మహాచిత్రము ఈ జూదగాండ్రు సాగించుచున్న దోపిడి యింతంతటని చెప్పవలవిగాదు కొందరు ఈజూదములో తమదంతయు పోగొట్టుకొనిరి జాలారు నివాసుడగు ఒకయువకుడు సుమారు ౧౫౦ రూపాయిలు జూదములో వోడిపోయెనట ఒకబలిజెవాడుయెద్దునమ్మి తెచ్చిన సొమ్ముకూడ జూదగాండ్రకే అర్పించెను భువనగిరితాలూకాకూడ సుమారు రూపాయలు కష్టపడి యిందు వోడిపోయిరి కూలిచేసిసంపాదించిన పయిసలన్నియు జూదగాండ్రకు అర్పించి నెత్తిన చేతులుపెట్టుకొని పోయినబీదవాండ్రు ఈ సంఖ్యాకులు ఇదికేవలం పట్టపగటిదోపిడి ఈ యాటజూదమునకు పోలీసుఅధికారులు యెట్లు అనుజ్ఞయిచ్చిరో తెలియదు రు ౧౫౦ పోగొట్టుకొనిన కిళాసంగారు పోలీసు పైఅధికారులకు తెల్పుకొనిన యేమియులాభము గలుగలేదట దేవస్థాన పంజాయతు యిట్టిపవిత్రస్థలమునందు యిట్టిజూదములకు అవకాశము లేదని ఆజ్ఞ యిచ్చిన బాగుండేడిది

ఇట్లు
ఒకయాత్రికుడు

పతంగులహడావుడి

ఈయుత్సవమందు ప్లేగెట్లు దినదినాభివృద్ధి అగునో, ఆ ప్రకారము పతంగుల వ్యామోహముకూడ హెచ్చిపోవుచున్నది బాలురు యువకులు వృద్ధులను తత్యాసములేక ప్రతివారును ఈవ్యామోహములోపడి నిక్కాలిగా రాచబాటలందు పతంగుల నెగురవేయుచుందురు అట్టితరిబాటలో దమవారిపై దృష్టిగాని మోటారు సైకిళ్లు, బండ్లువచ్చుచున్నవను భయముగాని వారిలో నుండుటలేదు వీరు ఇష్టమువచ్చినటువంటికాలము గాపరుగెత్తుచుందురు— గనుక మోటార్లు మొదలగువాని క్రిందకు అకస్మాత్తుగా పడిపోవుచుందురు పడిపోవుచున్నారు అట్టిఆకస్మికవిపత్తుల నతొలగించుట డ్రైవరులకు అసాధ్యము వారుగాలికంటెవేగముగా పరుగెత్తు చూచుచుందురు ఇటీవలనే హైద్రాబాదులో నొకబాలుడు పతంగినెగురవేయుచు మోటారుక్రిందపడి గాయములతో వైద్యశాలకు గొంపోబడినట్లు స్థానికపత్రికలవలన తెలిసినది ఇట్టి వ్యామోహమును పోలీసువారు నిషేధించునట్లు కనుపడదు ఈపతంగులకై ప్రత్యేకరంగమైన నియమించుటలేక రాచబాటలయందు తిరుగఉపేక్షించుట లేక పూర్తిగారు పురపురపు పోలీసువారి విధియనితలచెదను సంక్రాంతిపండుగయందు పతంగు లెగురవేయుటయేయని భావించుప్రజలు లెక్కలేనన్ని విధముల కొవునసాధ్యమైనంతత్వరలో పోలీసుశాఖవారు గమనించతగియున్నది

ఇట్లు
సుహితుడు

ప్లేగుశాఖవారికి విజ్ఞప్తి

హైద్రాబాదులో ఈయుగుప్వవందు ప్లేగుబాధ విస్తారముగానుండుటచే హైద్రాబాదునుండి పరిసరగ్రామములకువెళ్లు రాచబాటయందు ప్లేగుశాఖలపక్షమున క్యాంపుల నియమించి హైద్రాబాదునుండి ప్లేగుతగిలినవారుగాని ఏమైనా మూటలుగాని బయటికివెళ్లకుండునట్లు ఏర్పాట్లుచేయబడినవి కాని వీనిలో కొన్ని కఠినముగా అమలుజరుగుటలేదు

ప్రతిరోజు హైద్రాబాదునుండి సికింద్రాబాదునకువెళ్లు మోటారులలోని ప్రయాణీకులనుపరీక్షించుటకు నియమింపబడిన ప్లేగుఅధికారిమోటారు రాగానే చేయుటనుండేలోపలికితొంగిచూచుటయు పర్కాఒక్కసుఅయి ఎక్కి బెల్లు (వెళ్ళుటకుఆజ్ఞచిహ్నము) కొట్టుటయు మాత్రమేజరుగుచున్నది స్వంతకారులను లేక కిరాయకనడుపు టూరింగుకారులను అంతర పరీక్షించుట నేనెన్నడును కనియుండలేదు ఈవిధానము ప్లేగునివారణమునకు కారణమెట్లగును? ప్లేగుతగిలినవారు కిరాయటూరింగు కారులలో వెళ్లవచ్చునుకదా లేదేనిపర్దాకట్టుకొనిదాటిపోవచ్చునుకదా మోటారులలోవెళ్ళు అనుంపులలో ప్లేగుతగిలిన ఒకదుత్తిప్పంచుకొన గల్గునుకదా వారిని ప్లేగుశాఖవారెట్లు పోల్చగలరు! ప్రజానురంజకులును ప్లేగునిషేధాధికారి వాయువ చేనియమితులగువారునగు ప్లేగుశాఖవారు ఇకమీదట స్త్రీ ప్రయాణీకుల పరీక్షార్థము స్త్రీనే ర్పరుచుటయు ప్రస్తుతము పరీక్షార్థము నియమింపబడినవారు ప్రతిమోటారును శ్రద్ధగా చూచుటకు ఆజ్ఞాపించుటయు చేయవలెను లేదేని శాఖయొక్క అభిప్రాయము సమరముగా నెరవేరకపోవుటయేగాక యీరోజులలో దినదినాభివృద్ధినొందుచున్న ప్లేగుపరిసరగ్రామములలో వీఅమువ్యాపించి గొప్పనష్టము కలిగించును సాధ్యమైనంతత్వరలో ఈవిధానము అమలుతెచ్చుటకు మనవిచేయుచున్నాను

ఇట్లు
ఒకసికింద్రాబాదు వాస్తవ్యుడు

వరంగల్లుజిల్లావాస్తవ్యులలో కొక్కమనవి

పైశీర్షికతో శ్రీమాన్ రంపరెడ్డిబాలాకోటేశ్వరరావు పంతులుగారొకవిజ్ఞప్తి ౧౨—౧—౩౭ తేదీ "గోలకొండ" 3వ పేజీలో ప్రకటించిరి దానిలో జిల్లాసంఘములు తాలూకాసంఘములు స్థాపించవలసియావశ్యకతను తెలియజేసినారు

శ్రీరామకోటేశ్వరరావు పంతులుగారు వ్రాసినట్లు ఇంగ్రేజీమున్న జిల్లాగొంపా కరీంనగరుజిల్లాలలో జిల్లాసంఘములు స్థాపించబడినవంటగానే కాకతీయ సీమకుప్రథానస్థానమని చెప్పుకొనదగు వరంగల్లులో మాత్రం శ్రీరామకోటేశ్వరరావుగారివంటి ప్రముఖులు అనేకులుండినను ఇంతవరకు జిల్లాసంఘము స్థాపించబడకుండుట కడుశోచనీయము

కాని ఒకవిషయమాలోచించవలసియున్నది పంతులుగారు "ప్రతితాలూకానుండి యిద్దరు ప్రతినిధులు జిల్లాసంఘమునకు సభ్యులుగానుండవలసియున్నది కావున ప్రతితాలూకా ప్రముఖులను ఆలోచనజరిపి ఇద్దరిప్రతినిధులపేర్లను ౧౯౩౭ ఇప్పుడెండాయలోగా నావద్దకుపంపనట్లయిన ప్రతినిధుల సమావేశము చేయించి సంఘస్థాపనాదికార్యక్రమము ప్రారంభించబడును" అని ఆహ్వానమును ప్రకటించినారు వారట్లు ఆహ్వానించి నంతమాత్రంచేతనే వారికోరిక నెరవేరదు

గారిసమయంలో తమకు పలుకుబడిగల ప్రతివారితో ఈవిషయముచెప్పి సంఘస్థాపనకుప్రధానమయిననిధిని సంపాదించుటలో తమసలుకుబడిని వినియోగించవలసియున్నది గాయితమూకగల పలుకుబడిన వైదేశిగాఉపయోగించినవారు సూచించిన కోరికతప్పకుండా త్వరలోనే నెరవేరితీరగలదు

మొదట తాత్కాలికముగా గొందరుసభ్యులతో నొకసమావేశము నేర్పరచి కొందతిని సభ్యులనుగాచేర్పించి వారిలోనొకరిని తాత్కాలికపు కార్యదర్శిని ఎన్నుకోవలెను అప్పుడా కార్యదర్శి చందాలను విరాళములను వసూలుచేయవలెను కొంతయేర్పాటుతో తాలూకాలలో అభ్యర్థ్యమునుగుణించి బోధించుచు సభ్యులనుచేర్చుటకు ఒకప్రచారకునిఏర్పాటుచేయవలెను ఇట్లాచేసిన సభ్యులుగాచేరినవారందరును తమతమతాలూకాలనుంచి ప్రతినిధులనుపంపుదురు లేనిచో సభ్యులేలేనిది ప్రతినిధులెటుపంపుదురు? ప్రతినిధులమూలముగానే తాలూకాసంఘములుకూడా నేర్పాటుకాగలవు అంతేగాని శ్రీపంతులుగారు తలచినట్లు కొన్నితాలూకాలనుంచి ప్రతినిధులనుపిలిపించుకొనిరాదు. క్రింతముందిచ్చినా వారితోనే జిల్లాసంఘము నేర్పాటుచేసిన సంఘమునకు పుష్టియుండక అనేకలోపములు వాటిల్లును

ఇట్లు
ఒకకాకతీయసీమాంధ్రుడు

హిందూదేశపు పురాతనజీవిత భీమాకంపెనీ
బాంబే మ్యూచువల్
లైఫ్అష్యూరన్సు సొసైటీ లిమిటెడ్

స్థాపితము 1871 — 64 యేండ్లు దాటినది — హెడ్ఆఫీసు బొంబాయి

కేవలము పరస్పరమైనది నూటికి నూరువంతులు స్వదేశి వాటాదారులులేరు

లాభములన్నియు పాలసీహోల్డర్లకే పంచియివ్వబడును

తక్కువ ప్రీమియములు ఎక్కువబోనసులు 1934 క్రొత్తగా చెల్లించిన వ్యాపారము

186 14 000 రూపాయలకు మించినది

సంవత్సరమునకు రు 1000 లకు	యావజ్జీవిత భీమా పాలిసీలకు	రు 26
	యెండోమెంటు భీమా పాలసీలకు	రు 21

నిజాంరాష్ట్రమంతటను ఏజంట్లు కావలయును

కమీషన్ పరసమైన వంశ పారంపర్యమైనది.

చీఫ్ఏజంట్లు యస్ ఆనంద అండ్ కో, ౨౦ సుల్తానుబజారు హైదరాబాదు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి

ఈసంవత్సరము బ్యాంకుయొక్క 1911–1936 సిల్వరుజూబిలీజరుగును 25 సంవత్సరములు అభివృద్ధిగలదయి బ్యాంకింగు ము ఘ న నైజాంరాష్ట్రములోని బ్రాంచీలు హైద్రాబాదు, సికింద్రాబాదు, ఔరంగాబాదు, జాల్నా, సెలూ రాయచూరు లాతూరువరంగల్

ఇతర బ్రాంచీలు:— ఆగ్రా అహమదాబాదు అమృతసర్ కలకత్తా కౌన్పూరుకొచ్చిన్ కాలికటు, ఢిల్లీ, ఢాకా, యున్నాకులం, గోరఖపూరు, హాపూరు హైదరాబాదు (సింధు) ఝాన్సీ, కరాచీ, లాహోరు లక్నో లాయల్పూరు మద్రాసు నారాయణగంజ్ రంగూను, సిమ్లా, షోలాపూరు, సుక్కూరు పిర్గోడా సూరత్—

మొదలగు పట్టణములలో పెలుబడినందు ఆఫీసులు ఇండియా యుత్తమమిాదనున్నవి. మొత్తము 40 ఏజన్సీ ఏర్పాట్లు వున్నవి అన్నివిధములైన బాంకింగు

జి. థామస్
హైదరాబాదు (దక్కన్)

ప్రసిద్ధ లోకామయహర
కస్తూరి మాత్రలు

జలుబు జ్వరము దగ్గువగైరాలకు చాల ఉపయోగము
సీసాంకి రు ౦—౮—౦
శ్రీసీతారాఘవ ఔషధాలయం
మైసూరు
ఏజంట్లు —చగన్లాలు నారాయణజీ అత్తరు వ్యాపారులు
హైద్రాబాదు దక్కన్

కృతజ్ఞత

మమ్మెంల ప్రోత్సహించి, తమ శరీరమును, ధనమును కాపాడుకొనిన ప్రముఖులకు మిారుకూడాపరీక్షార్థము T మార్కు నిష్కల్మషమైనకస్తూరి ఒకసీసా కొనుడు ప్రభుత్వముచే పరీక్షింపబడినది నిజముకాదని రుజువుచేయువారికి రు ౧౦౦౦లు బహుమానము రొక్కము మా చే నిలువయుంచబడిన ప్రతిచోట సీసా ౦ ౧౦ ౦లో లభించును

నిలువయుంచినవారు —

మహమ్మదు సుల్తానఅలీ ప్రవర్తు బట్టలవర్తకులు పత్తర్గట్టి హైద్రాబాదు, రామనారాయణ బట్టలవర్తకులు అఫ్జల్గంజు మున్నాలాల్ ఫిజిషియన్ కింగుకంపెని

ఇట్లు టి T కస్తూరి డిపో
సిద్దంబరుబజారు హైద్రాబాదుదక్కన్

ది దక్కన్ మిల్ స్టోర్సు

యింజనీర్సు అండ్ కంట్రాక్టర్సు
60 ఎ జేమ్సుస్ట్రీటు
సికింద్రాబాదు

మావద్ద యింజనులు పంపులు, ఎలక్ట్రిక్ మోటార్లు, పిండిమరలు అన్ని రకముల పుల్లీలు షాఫ్టింగులు, బాల్బేరింగులు, హైయర్, రబ్బరు, లెదర్ బెల్టులు, యింజను, సిమెంటు, సాల్టు అన్ని రకముల ప్యాకింగులట్టు, గ్రాంటులు, అన్నిసైజుల హాల్డర్సు షెల్లర్సు వాటి చిల్లరసామానులు పైపులు ఫిట్టింగులు, యింకా యితర మిషనరీ సామానులు సరసమైన ధరలకు దొరకును

అదాలతు రుసుముల శాసనము
యొక్క
చిత్తు సవరణ శాసనము

పీఠిక

అదాలతు రుసుముల శాసనములో సవరణ చేయుట యుక్తము, కనుక ఈ క్రిందివిధముగా ఆజ్ఞాపింపబడుచున్నది

శాసనము పేరు, ప్రారంభపు తారీఖు, వ్యాప్తి

దఫా ౧ ఈశాసనము "అదాలతు రుసుము శాసనము యొక్క సవరణశాసనము" అను పేర వ్యవహరింపబడును. మరియు జరీదా వీలామియాలో ప్రకటింపబడిన తారీఖునుండి సర్కారు ఆలీవారి పాలనమునందున్న దేశములన్నిటిలోను అమలులోకి వచ్చును

ముస్తసనాలు (అపవాదములు)

దఫా ౨ అదాలతు రుసుముల శాసనములో నున్న ౧౫వ దఫాలో ౨౭వ జమను తరువాత ఈ క్రిందనున్న జమనులు ౨౭,౨౮,౨౯ ౩౦ ౩౧ ఎక్కువచేయవలయును మరియు ఇప్పుడున్న జమను ౨౮ను ౩౨గా చేయవలయును

౨౭ జమాబందికి ముందుగాని, జమాబంది తరువాతగాని, పట్టాదారు, లేక, వ్యవసాయకుడు (కాస్తుకారు), మాలుహోదేదారువద్ద దాఖలు చేయునట్టి దరఖాస్తు

౨౮ జమాబంది తజ్వీజు నకలు కొరకు దాఖలు చేయునట్టి దరఖాస్తు

౨౯. జమాబంది తజ్వీజుపైన దాఖలు చేయబడునట్టి మురాఫా, లేక, నిగరాని, లేక తజ్వీజుసాని (పునర్విమర్శ) దరఖాస్తు

౩౦. జమాబందీ మురాఫాలలో, మురాఫా చేసినవారివలన దాఖలు చేయబడునట్టి ఇతరము తఖ్రరీరు దరఖాస్తులు.

కారణ వివరణము

బ్రిటిషుహిందూ దేశములోవలెగాక, నిజాం రాష్ట్రములో జమాబందీ విషయములు చాల చిక్కులతో కూడుకొనియున్నందున, జమాబందీ తజ్వీజులపైన మురాఫాలుచేయవలసినఅవసరము ఎక్కువగాకలుగుచున్నది ఇట్టి మురాఫాలు తరచుగా అంగీకరించబడుచున్నవి. పటేలు పట్వారీలును, భూములు కాస్తు అయినది లేనిది పరిశీలన చేయుటయు, దీనిని గురించి షరహాలు వ్రాయుటయు ఎవరిపనిగా విధింపబడినదో అట్టిగిర్దావరులను, బుద్ధిపూర్వకముగాను, కొన్ని వేళల అలసదనముచేతను తప్పుషరహాలు వ్రాయుట కొన్ని సమయములందు కానవచ్చినది, ఇందుమూలమున జమాబందీలో అనేకవిధములైన తజ్వీజులు అగుచుండును దానివలన రైతులపైన అక్రమమైనరకం ఖాయము అగుచున్నది ఉదాహరణార్థము, ఫసలుకవిగ్రా మాఫీ నామంజూరగుట, జిన్సుకవిగ్రా మాఫీ నామంజూరగుట, సివాయి జమాబంది రఖము ఖాయము అగుట మొదలైనవి ఇటువంటిస్థితులలో ప్రతితజ్వీజును నకలుతీసికొని మురాఫాచేయవలసివస్తుంది ఇట్టిమురాఫాకొరకు, నకలు దరఖాస్తు, నకలు మురాఫా మొదలగువానిపైన రుసుము చెల్లించవలసివచ్చును తుదకుమురాఫామంజూరు అయినపక్షమున, అక్రమముగా ఖాయము చేయబడిన జమాబందీరకం చెల్లింపుభారము తొలగిపోవును. కాని, రుసుము సంబంధమగు ఖర్చులుమాత్రము తిరిగిరాజాలవు.

ఈఖర్చు ముఖ్యముగా కొద్దిస్థితిగల వ్యవసాయకులకు, అందులోను, కొద్దికొద్దిపైకముల మురాఫాలకు సంబంధించినదై యున్నది వ్యవసాయకులకు కొద్దిపైకము అయినను గొప్పగానే అగుచుండును. అక్రమముగురఖము ఖాయము చేయుటయు, అట్టిఅక్రమము తొలగించుటకై కార్రవాయి చేసినప్పుడు రుసుము చెల్లించుమనుటయు న్యాయమగుసంగతికాదు ఇది సర్కారువారికి రావలసినఆదాయముతోను, సర్కారిఆలీవారి హోదేదారులపైన ఉండు జవాబుదారీతోను సంబంధించినవిషయము ఇట్టిస్థితిలో బందోబస్తువారు నిర్ణయించిన అసలుపైకముకంటె వ్యవసాయకునిపైన రుసుము అనుపేర ఎక్కువ ద్రవ్యభారము వేయుట క్రమమైనదనియనిపించుకొనదు, ఈకారణమువలన ౧౫ వ దఫాలో జమాబందీకార్రవాయిల సంబంధమగురుసుము లనుగురించిన ౫జమనులను ఎక్కువ చేయుట అవసరమైయున్నది,

కొండా, వేంకటరంగారెడ్డి,
శాసనసభాసభ్యుడు

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను,

తెలంగాణా వార్తలు

భూమ్యాదాయశాఖ కార్యదర్శి

మహబూబునగరము ఇప్పుడుదారు ౯ — భూమ్యాదాయశాఖ సంయుక్త కార్యదర్శి (నవాబు [illegible] జమాల్) యగు మిస్టర్ [illegible] గారు తమపర్యటనసాగించుచు మక్తల్ తాలూకాలోచేరిన ధన్వాడ గ్రామమునకు [illegible] రోజు వచ్చిరనియు పంటలు సేద్యము [illegible] మొదలగు ఆర్థికపరిస్థితులవిషయమై రెండుగంటలకాలము ఆలోచించిరనియు, వీరు ప్రజల పరిస్థితులు తెలిసికొనుటకై పర్యటన చేయుచున్నారనియు ఆప్రకారము మహబూబునగరము జిల్లా మొత్తముపరిస్థితులు తెలిసికొందురనియు తెలియుచున్నది

దొంగలబాధ

[విలేఖరి]

దేవరకదర ౧౫-౧-౩౭ ఫ

[illegible] యిప్పుడుదారు ౧౨ ఫసలి సాలు రాత్రి సుమారు ౯ ఘంటలకు మహబూబునగర ముక్తలలో కొంతసామాను పండుగకని కరీదుచేసికొని ధన్వాడవాస్తవ్యులు నలుగురు ఒకబండిపైనపోవుచుండగా దారిలో కోడూరు గ్రామము సమీపమందు ఆయిదారుమంది దొంగలువచ్చి దౌర్జన్యముచేసి యుద్ధములో [illegible] మాత్రము చాలా దెబ్బలు కొట్టి వారు [illegible] తమ దగ్గరనున్న రూపాయలను మాత్రము దగ్గర పుంచేసేట్లు [illegible] దొంగలకు ఫేమియులభించలేదు రెండు దెబ్బలుమాత్రము తీసికొనివెళ్లినారు దొంగలు పారిపోయినతరువాత వెనుకవచ్చుకొందరు మనుష్యుల సహాయముతో తమ గ్రామమునకు చేరినట్లు తెలిసినది.

ఆలంపూరువార్తలు

విచిత్రహత్య

(ఒకవిలేఖరి)

ప్రస్తుతము ౧ బుధవారమునకు సరియగు యిప్పుడుదారు ౧౧వ తేదివాడు ఉదయము కర్నూలు రైల్వేవంతెనప్రక్కన తుంగభద్రానదియొడ్డున ఒకశవముపడియుండెను శవము వంతెనమీదినుండి మనిషిపడిచచ్చినట్లు కనుపించవలెనను యుద్దేశ్యముతో వంతెనప్రక్కగ పరుండబెట్టబడియుండెను అయితే శవము సమీపమునకును జటకాబండి జాడయును ముగ్గురు లేక నలుగురు మనుష్యుల కాలిజాడలును శవముపడియుండు స్థానముదనుకమాత్రము వచ్చిపోయినట్లు బాగుగా కనిపించుచుండెనట

శవము ఆలంపూరు వాస్తవ్యుడగు సాలెకులమునకుచెందిన శేషన్నయనువానిదని గుర్తించబడినది ఇతడుచాలా మంచివాడు ఎవ్వరికితన జీవితకాలములో కీడొనరించినవాడుగాడు— పలుగురికి ఇష్టమైనటువంటివాడు— అయితే త్రాగుడువ్యసనమునకు లోనైనవాడు— చనిపోయినదినమునకు ముందుదినము సాయంకాలము తనని త్రాగియుండు వసతిలో గౌడుపుల్లయ్యగారికుమారుడగు వెంకన్నగౌడును మరియు శాలిమియ్యకుమారుడు హైదరుఖానుయుంకనొకరిద్దరు కలిసిజట్కాబండిలో ఇతనియింటితావునుంచి ఎక్కడికోఅలు మళ్ళీపోయిరనియు శేషన్నభార్య వలదనిబతిమాలినను వినక పైవారందరు కలిసి జట్కాలో కూర్చుండబెట్టుకొని పోయినారనియు జనులనుకొనుచున్నారు మరుదినముదయమున శవపత్యక్షమైనది కర్నూలుసరిహద్దుయగుటచేత పోలీసులు కర్నూలులోనే పోస్టుమార్టము చేయించినారు— కర్నూలు డాక్టరు గారు హత్యయనియే నిరూపించినట్లు తెలియుచున్నది

వెంటనే కర్నూలు తాలుకాపోలీసు సబుయిన్ స్పెక్టరు పోలీసుదళయుతముగా ఆలంపూరునకువచ్చి గౌడుపుల్లయ్యయిల్లు సోదాచేసి ఫరారిలోయుండినవారి నిమిత్తము యెంతయో ప్రయత్నించి పట్టుకొనిరి— గౌడుపుల్లయ్యగారు ఈ తాలుకాలో మంచిపలుకుబడికలవారు— కల్లుమామూలవ్యాపారములో కీర్తికెక్కినవారు— ఇట్టిపెద్దమనుష్యునిపై నింద పెట్టుటయు వారియిల్లు సోదాచేయుట మున్నగు ఉత్పాతములు కొందరికి మిక్కిలి చిత్రమనిపించినది— పోలీసు విచారణయింకను జరుగుచున్నది—

భువనగిరిలో విచిత్రము

[విలేఖరి]

భువనగిరి ౧౧-౧-౩౭ -

ది ౭-౧-౩౭ అనగా మార్గశిర బ ౧౨ గురువారమురోజు బాదాపు రెండుగంటలకు లోకమ్మ స్త్రీ ఒకతె చేదబావిపైన బట్టలుపరిశుభ్రము చేయుచుండెను ఇంతలో పిల్లవాడు ఇంటిలోకివచ్చి "అక్క బావిలోపడ్డద"ని కేకలువేసెనట ఇంటివారందరు రోదనధ్వనులు చేయగా చుట్టుప్రక్కవారలు గుమిగూడిరి ఒకయువకుడు బావిలోకిదిగి బాలికను బయటికితీసెనట తీసినతరుణమున ఎట్లుపడితివని విచారించగా బట్టలుఉంచుమండ శరీరమంతయు కలియపెట్టినట్లు అయి కండ్లుమూసుకపోయి తామకండ్లు తెరచి చూచుసరికి జలములోయున్నట్లు తెలిసెనని దైవకృపవల్ల దరికియున్నానని ఆశ్చర్యచకితులగా ఆరోపుపట్టుకొని నిలుచుండెనట అపిల్లను బావిలోనుంచి తీసిచూచుసరికి వాళ్లిద్దలమునరికే తడిసియుండెను పైభాగమంతయు నీటిమక్క అయినను పడలేదు ఇదిజూచి అందరు ఆశ్చర్యముపొందిరి కొందరుపెద్దలు ఇది గ్రహసంబంధమని అనుచున్నారు మరికొందరు యిదియొక క్రొత్తవింతగనున్నదని తలచుచున్నారు

వైశ్య స్త్రీల సమావేశము

ఆర్యవైశ్య బాలికా సంఘముచేత [illegible] ఇప్పుడుదారు ౧౫వ తేదీ శుక్రవారం రెండు గంటలకు యాకత్పురంలో శ్రీ కన్యకాపరమేశ్వరీ వాలయములో శ్రీమతి నడింపల్లి సుందరమ్మగారి అధ్యక్షతక్రింద సమావేశము జరిగెను [illegible] సుమారు ౧౦౦ మంది స్త్రీలు సభకువచ్చియుండిరి శ్రీమతి గుండవీరమణిగారును విశ్వకర్మ [illegible] గారికూతురు నాగరత్నంగారు దైవప్రార్థనసలిపిరి తరువాత శ్రీమతిగుండావీరమణిగారు శ్రీమతి నడింపల్లి సుందరమ్మగారి అధ్యక్షురాలినిగాఎన్నుకొనిరి శ్రీమతి కల్వకుంట్ల సరస్వతిగారు ఆమోదించిన తరువాత శ్రీమతి సుందరమ్మగారు అధ్యక్షతవహించి కార్యక్రమము ప్రారంభించిరి

శ్రీమతి సుందరమ్మగారు సంక్రాంతి పండుగవిషయమునుగురించియు స్త్రీవిద్యను గురించియు చెప్పిరి

శ్రీమతి సీతాకుమారిగారు స్త్రీవిద్య అవసరమని దానికిలాభములను మొదలగువిషయములను రమ్యముగా ఉపన్యసించిరి తరువాత శ్రీమతి సంగం రమణమ్మగారు బాల్యవివాహములు యుగూడదనియు దానివలన స్త్రీలకుచాలా అనర్థములు కలవనియు స్త్రీలు వృద్ధికిరారనియు స్త్రీలు ఎప్పటివరకువృద్ధికిరారో అప్పటివరకుపురుషులు వృద్ధిపొందరనియుచాలవివరముగా చెప్పిరి

తరువాత శ్రీమతి గుండవీరమణిగారు స్త్రీవిద్యనుగురించియు వైశ్యులలోవిద్యలేకపోవుటచే ఆస్త్రీలకు వైశ్యసహాసములు గౌరవములు లేవనియు నొక్కిచెప్పిరి

ఎన్మట శకుమారివిశ్వనాథం నాగరత్నముగారు స్త్రీవిద్యనుగురించి ఉపన్యాసముచెప్పిరి శ్రీమతి లక్ష్మీకాంతమ్మసరస్వతిగారు వైశ్యులలో స్త్రీవిద్యాగంధములేదనియు [illegible] గలయందరును ఒక్కటియందును శ్రద్ధవున్నదనియు అనవసరముగా రజస్వలసమయములందు పిల్లలకుచేసెడి వేడుకలకొఱకు రూపాయలు వృధాగా వ్యయముచేయుచున్నారనియు చెప్పిరి శ్రీమతి సుందరమ్మగారు అన్నివిషయములను విమర్శించి [illegible] తరువాత శ్రీకన్యకాపరమేశ్వరిసేవతీసి [illegible] చెప్పిరి తరువాత వచ్చిన స్త్రీలకు [illegible] ము జరిగెను

ఓరుగల్లులో భజన సమాజాలపై నెలకు రూ ౪౦౦ లు ఖర్చు

ప్రతిరోజు అపరాత్రమునకు నిద్రాభంగము

[విలేఖరి]

వరంగల్లు.

శ్రీ పాండురంగని భజనలు వరంగల్లులో దాదాపు ౪-౫ మాసములనుండి హడావిడిగా జరుగుచున్నవి. ఏవీధిలో చూచినను, రాత్రిపూట రంగనికీర్తనలే వినబడుచున్నవి. ఒకేవిధమైన మోకాని ఏకాలునినోటవిన్నను పాండురంగనికీర్తనలే. నేనుఒకరాత్రి నాలుగుభక్తసమాజములు దర్శించుకున్నాను. భక్తసమాజములను సర్కసు డేరాలవలె తయ్యారుచేశారు. ప్రతిసమాజము నాయను ఒక్కొక్కగురువును యేర్పరచుకొన్నారు. రాత్రిఘంటలగునరికి వైశ్యసోదరులందరును కాషాయవస్త్రములు ధరించి, సుహాసేకుగా తయ్యారయి, గంతులువేయుచు భజనచేయుచుందురు. గురువుగారు పూలమాలికలు ధరించి, అతిఠమాషాగా చేతులుత్రిప్పుచు, అభినయను చేయును. రంగనికీర్తనలుపాడుచు సమాజికులను పాడించుచుందురు. గురువుగారికి ప్రతినెలకు సుమారు ౫౦-౬౦ రూపాయిల వేతనము యిచ్చుచున్నారు. ఈ వేతనముగాక తిండిఖర్చులుగూడా సమాజముతరఫున యిచ్చుచున్నారు. ప్రతిసమాజమునకు, గురువుగారిజీతము, పెట్రొమాక్సు లైటులకు జీతములు, లైటుఖర్చులు కలుపుకొని అవిము ౧౦౦రూపాయిలుపట్టకపోవు ఈవిధంగా నాలుగు సమాజములకు నెలగకి ౪౦౦రూపాయలు, మనవరంగల్లువైశ్యసోదరులు వ్యయపరచుచున్నారని స్పష్టపడుచున్నది. దాదాపు ౪-౫మాసములనుండి ఈ భజనసమాజములకైన ఖర్చులు తగినంతఉపయోగకరముగాలేవనియే చెప్పవచ్చును. భజనసమాజములు స్థాపించిన సంతోషమేకాని వానికొరకు యింతడబ్బు వ్యయపరచుట అనవసరమని నాతలంపు. చందాలవల్ల ఘన మెుక్క సంపాదించగలిగిన, తక్కువఖర్చులతో భజనలుజరుపుచు, మిగిలినధనముతో, ఒక గ్రంథాలయమో లేక బీదవిద్యార్థులకొరకు వసతిగృహమోనిర్మించిన వైశ్యసోదరులు కీర్తిబడసి యేంతో పుణ్యము గట్టుకొందురు

మరెవాడ యువజన సంఘము

ఇటీవల మరెవాడ యువజనులందరు కలసి ఒకసంఘము స్థాపించినారు ప్రథమము యువజనులందరు సమావేశమయి సభగావించిరి డాక్టరు కె వి దామోదరం యల్ యం యస్ హెచ్ గారు సంఘములయొక్క ప్రాముఖ్యత, లాభములు తెలుపుచు సంఘమునకువచ్చు చందాధనముతో ప్రతిగురువారము భజనలుసలుపుచు, మిగిలినధనము ఒకగ్రంథాలయమునకు వినియోగించిన బాగుండునని తెలిపిరి సంఘసేవ, హింమాజాతిలో పరస్పరానురాగము కల్పించుటకై ఈసంఘముయొక్క ముఖ్యోద్దేశముకై యున్నవి శ్రీయుత అయితాలత్మయ్య బి ఏ, ఎల్ ఎల్ బి గారు అధ్యక్షుడు [President] గను, డాక్టరు కే వి దామోదరంగారు కార్యదర్శిగను, యాదాగౌరయ్యగారు సహాయ కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి మార్గశిర ౭॥ ౧౧ తవిటం శ్రీహరిగారియింటిలో ప్రారంభోత్సవము జరుపబడెను అనాటిసభకు అనేకులు విచ్చేసిరి శ్రీయుత లక్ష్మినిరంజన్, యం ఏ గారు అధ్యక్షతవహించిరి వారుసంఘసేవ, ఐకమత్యములవలన లాభములు తెలుపుచు, భక్తినిగురించి గూడా ఉపన్యసించిరి తిరిగి యువజనులందరును కలసి జయప్రదముగా భజనగావించిరి డాక్టరు కె వి దామోదరంగారు, మరియు, బి నరహరిగారు ఈసంఘముస్థాపించుటకై తీవ్రముగాకృషిసలిపినందులకు మిక్కిలి ప్రశంసార్హులు

శ్రీశ్రీజగద్గురు శంకరాచార్య హంపీవిరూపాక్ష సంస్థానం

శ్రీశంకరభారతీస్వాములవారు గద్వాలతాలూకామొద్దకల్లునుంచి అయిజగ్రామము, బింగిదొడ్డిగ్రామము రామాపురంజాగీరుగ్రామము, అలంపూరుతాలూకాలో చేరిన జల్లాపురము తక్కశిలయు, మారాముసగాలయు వలగనవాయి, కేతూరుగ్రామాలలో ఊరేగి,౫. ౧--౭ తేదీన అలంపూరులో ప్రవేశించిరి

ఎగుడుదిగుళ్ల రోడ్డు

సూబా టోర్నమెంటులు

(స్వకీయవిలేఖరి)

వరంగల్లు ౧౦-౮-౧౩౪౬

వరంగల్లు సూబా టోర్నమెంటులు ఈయేడు కరీంనగరములో జయప్రదముగా జరిగినవి రాబోవు రెండుసంవత్సరములు కూడా అక్కడనేజరుగగలవని తెలియుచున్నది అక్కడజరిగినవిషయములలో [౧] బంతులాటలు, (౨)వ్యాయామపోటీపరీక్షలు [౩] ఊరుదూనాటక ప్రదర్శనము చేరియున్నది ఈయేడు ఛాంపియన్ షీల్డు మరెవాడ హైస్కూలువారికివి, ఇండివిడ్యువలుఛాంపియనుకప్పు ఈయూరిలోని నార్మలుస్కూలు ప్రయివింగువిద్యార్థికిఒకనికిలభించినదట ఉస్మానియా,ఇంటరుకాలేజీకి వాలీబాలుఆటలో ఒకపర్మనెంటు కప్పు, ఒకరోలింగుషీల్డున్ను తరువాత టగ్ అఫ్ వారులో ఒకపర్మనెంటుకప్పున్ను మరికొన్ని ప్రత్యేకపు పతకాలూ, తదితర బహుమతులున్ను వచ్చినవి

ఈయూరిలో విద్యార్థులచేతులలోచూచినను ఏఇంటిలో చూచినను, "పాండురంగభజనకీర్తన" పుస్తకములే! ఇంతవరకును వనకున్నవేదాంతపు మతాలుచాలక, కొత్త కొత్తగా బయలుదేరుచున్న వేదాంతపుసమాజాలలో, తమకు సహజమైన వెఱ్ఱితో మనఆంధ్రు లింకను చేరుచున్నారు.

బజారురోడ్లు

ఇక్కడ ఆకారపుచెన్నయ్యగారి మేడకెదురుగా సందు మొదట్లోనే ఒకగొయ్యివున్నది పట్టెటూరినుంచివచ్చు బరువు-బండ్లు అందులో (గొయ్యిరోడ్డుమధ్యన వుండటంచేత) దిగబడి పెద్దకొండెక్కినప్పటికి బ్రహ్మాండమగుచున్నది

హనుమకొండలో రోడ్లపైన దుమ్ముఎక్కువగావుంటున్నది ఆరోడ్లలో నశ్వేపోయే మోటార్లవలన అందులో ముఖ్యముగా రైల్వే మోటారులవలన రోడ్లమీదదుమ్మంతయు నడిచేవారిచెవులలోనూ, కళ్లలోనూ కొంతగాడా, ముక్కులలో చాలావరకు అంటుకొనుచున్నది. కనుక దయాగల మునిసిపాలిటీవారు ఇకనైనను వెంటనే శ్రద్ధతీసికొని రోడ్లపైన నీళ్లుచల్లించే ఏర్పాటుచేసిన దారినపోవువారందరు కృతజ్ఞత తప్పకుండా చూపించగలరని నమ్మవచ్చును.

ఖమ్మంలో హరిజనులను మహమ్మదీయులలో కలుపు ప్రయత్నము

ఖమ్మంలో పీరుపీరన్న, సర్దారలీగారువచ్చి పదిరోజులనుండి మాలవారిని మహమ్మదీయమతము పుచ్చుకొనుడని చాలప్రయత్నించెను కాని హరిజనులు అడిగినప్రశ్నకు జవాబుయివ్వలేకపోయెనట. హరిజనులు ఇంకనుతమను హిందూమతములో విశ్వాసములు కలవనిచెప్పిరట.

ప్రకటన

ఖింజానబు మౌల్వీమహమ్మదు ఖులీచ్ బేగ సా॥ బారెట్లా మౌల్వీ మహజరుఅలీ సా॥ వకీలు హాయికోర్టు

కమీషనరాఫ్ మొక్ద్రరుకరద. అదాలతుఖుజా బల్దా సర్కారుఆలి

హనుమకొండ (జిల్లావరంగల్లు) లో సూబేదారి మహల్లావద్ద పెద్దమసీదు వెనుకయున్న నాలుగు యిండ్లు వరండాతో యున్నవి ౨౦ ఇస్ఫందియారు ౧౩౪౬ ఫ ౨జిల్ఖాదు ౧౩౫౫ హి. [౨౯-౧-౧౯౩౭] శుక్రవారము రోజున పగలు మూడుగంటలకు వరండాతో యున్న నాలుగుఇండ్లు క్రిందిహద్దులుగలవి కీ శే మౌల్వీ జైరుల్ చైక్ఖాన్ (పూర్వపు మొహతిమీం అజలాసర్కారు ఆలి) గారివి,హర్రాజుచేయబడును. వీనిలో అన్ని అవసరములకు సరిపోవు వసతులుగలవు.ఇండ్లుకావలసినవారికి మంచి సమయము ఈఇండ్లు సూబేదారీ అవ్వలుతాలూకారికచేరీలకు సమీపమునగలవు ఆఫీసర్లకు యిటువంటియిండ్లుదొరకుట కష్టము వివరములుప్రకటన చేసే ప్రమాణపడినది యిండ్లవద్దనే వేలము జరుగును

హద్దులు	
తూర్పు-పెద్దమసీదు	పడమర-ఖాళీ స్థలం
రోడ్డు సూబేదారి మహల్లా.	దక్షిణం-షాహీ సడకు- సూబేదారీకిపోవునది.
ఉత్తరం-గల్లీ.	

ఇంగ్లీషుద్వారా విద్య

ప్రజాపక్ష విద్యామహాసభలో
తీర్మానమునుగూర్చి
నవాబ్ అక్బర్ అలీఖాన్ గారి
అభిప్రాయము

హైదరాబాదు ఇస్ఫందారు ౯ — నవాబ్ అక్బరలీఖాన్ బ్యారిష్టరుగారు జానిక ఉర్దూపత్రికయగు "పయాం" యెడిటర్ కంపె ... మరియు వారి వక్కుల గురించి తమ అభిప్రాయమును తెల్పుచు అందులో ప్రజాపక్ష విద్యామహాసభ విషయమై ఎత్తుకొని ప్రజాపక్ష విద్యామహాసభయొక్క విధానము మరియు ఉత్సాహము చాలా భేదముగా నున్నదనిరి అయినను అది దానిని త్యజించుట తప్పనిభావించనవిరి చాలామంది భేదాభిప్రాయములుగలవారు ఒకచో సమావేశమైన వాదావాదకరమైనట్టి సహితము చేయుటకు ... ఉదాహరణార్థము ప్రజాపక్ష విద్యామహాసభయొక్క తీర్మానము నొకదానిని ... కాలేజీలలో ఆంగ్లేయభాషద్వారా విద్యాబోధనజరుగవలెననుదానికి తాముకూడ ప్రతిఘటించియుండిరనియు ... తీర్మానము ఓట్లచేమాత్రమే ... ఎక్కువమంది మహాసభయందు పాల్గొనిన ఈ తీర్మానము జయము పొందుట అసంభవమనియు తెల్పిరి

నిర్బంధితులు పలాయనమగుట

మహబూబ్‌నగర్, మిర్యాలగూడెం మరియు నల్గొండ ప్రాంతములనుండి ... సంవత్సరము ... జైలు (హైదరాబాదు)లో నిర్బంధింపబడిన ... గోపాల్ అనువారును ౧౩౪౬ ఫసలీ ఇస్ఫందారు ... తేది సాయంత్రం ... పలాయనమైరి

[illegible]

బ్రాహ్మణులకు మఫ్లర్ దానాలు

(విలేఖరి)

సికింద్రాబాదు పట్టణమందు యథాప్రకారం పురసాహుకార్లు వస్త్రదానములు చేసిరి. వారితో ప్రకటింపబడినవారు రాజా శ్రీ కుందనాలాల్ కిష్టయ్య శ్రేష్ఠిగారు అనిచెప్పవచ్చును కారణమేమన చలికాలము కొంతమంది దబ్బుగల బ్రాహ్మణులకు మఫ్లర్లు [అనగా తలకో మెడకో చుట్టుకొను వున్ని పొడుగాటి గుడ్డపేలికలు మాదిరివి] సంక్రాంతిపండుగరోజు దానముచేసిరి వీరికి దానమందే కాక ప్రజాహితకార్యమందు యెక్కువ శ్రద్ధయని చెప్పవచ్చును

ఇప్పటికిప్పుడు చేసిన ఈ దానమున్నియు బ్రాహ్మణదానములే పెక్కువాండ్లు వీరు బ్రాహ్మణులకు సంతర్పణ దక్షిణాదు లొసంగుచుందురు

హైదరాబాదు సెంట్రలు బ్యాంకు లాభములు

హైదరాబాదు [దక్కన్] నగరమందలి సెంట్రలు బ్యాంకువారి రిపోర్టు తెల్పుచున్నారు — ౩౧–౧౨–౧౯౩౬తో అంతమగు సంవత్సరమునకు ఖర్చులుపోను నికరముగ తేలినలాభము రూ ౭౬౨౪౩లు లాభము అపూర్తి పంపకమగులోపల రు ౫౦౮౦౩లను వెంటనే లాభములక్రింద వాటాదార్లకు పంచిపెట్టబడెను ఆఖరున పంచిపెట్టబడిన డివిడెండురూపాయ ౫౦కి ... నూటికి ఒకటిలెక్కన అగుచున్నది వాటాదార్లకు ... రూ ౧౯౭౫౧లు పూర్వపు బ్యాలెన్సుషీటులో నిలుపబడినది అపనమ్మకమనిఎంచిన రూ ౩౫౦౦౦ల అప్పు కొట్టివేయబడినది రూ౫౦౦౦౦లు సూపర్ యాన్యుయేషన్ ... సింకింగ్ ఫండుకు రూ ౨౦౦౦౦లు చేర్చబడినవి జూబిలీ బోనసుగా ఉద్యోగులకు రూ౩౦౦౦౦లు పంచిపెట్టబడినవి రాబోవుసంవత్సరమునకు రూ౫౩౦౮౬లు జమకట్టబడినవి

ఉద్యోగవిషయాలు

మార్పులు

ఉస్మానియా వైద్యశాల అసిస్టెంటు సర్జనుయగు డా॥ రాఘవాచార్యులుగారిని యాదగిరికి ... అసిస్టెంటు సర్జనుయగు డా॥ పట్వారిగారిని కరీంనగరము ... అసిస్టెంటు సర్జనుయగు డా॥ కేశవరెడ్డిగారిని మరియు ... అసిస్టెంటుసర్జనుయగు డా॥ ఎల్లాగారిని ఉస్మానియా వైద్యశాలకు మార్చబడిరి

పర్భనిజిల్లా న్యాయస్థానమునగల జాయింటు జడ్జియగు మౌల్వీ అబ్దుల్ ఖాయఖ్ గారిని ప్రభుత్వమునుండి వేరేఅనుజ్ఞ వెడలునంతవరకు పనిచేయుమండగలందులకు ఆజ్ఞాపించిరి

శాసనసభాసభ్యుడగు నవాబు ఫఖరుయార్‌జంగుబహద్దరుగారు ౧౩౪౬ ఫ షహరేవరు ౨౫వ తేదినుండి విరమించుదురు గానివీరిస్థానమున ... తాత్కాలిక కార్యదర్శియగు మౌల్వీ లియాఖతు ఖాన్ గారిని నియమించిరి

వరంగల్లుజిల్లాలోచేరిన ఎల్లందుతాలూకా ప్రధానన్యాయాధికారి (మున్సిఫ్) యగు మౌల్వీ సైఫుద్దీన్ ఖాన్ గారు ౧౩౪౬ ఫ బహమన్ ౩వ తేది నుండి మూడు నెలల సెలవుతీసికొనియుండుటచే వీరిస్థానే శ్రీయుత రాఘవేంద్రరావుగారిని తాత్కాలికముగా నియమించుటకు ప్రభుత్వమువారంగీకరించిరి

విద్యాశాఖ ఉపాధ్యాయుడు [మదద్గార్ ...] యగు శ్రీయుత నర్సింగరావుగారు ఉపకారవేతనముపై విరమించుచున్నందున వీరిస్థానములో ఇటీవలనే రాయచూరు మొహల్లా ... నుండి వెళ్లిన ఉస్మానాబాదు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడగు మౌల్వీ మహమ్మద్ ఉస్మాన్ గారిని నియమించిరి వీరి వేతనము రు ౫౦౦–౭౦౦ లందును

ఔరంగాబాదు సెషన్ లో తాత్కాలికముగా నియమింపబడిన జాయింటు సెషన్ జడ్జియగు మౌల్వీ అసగరహుసేన్ ఒల్గరామిగారిని ఉద్యోగకాలములో ౧౩౪౬ ఫసలీ అంతమువరకు పొడిగించిరి



గోలకొండపత్రిక

ధాతనామ సం॥ పుష్యశు॥ ౯

గురువారము

దేవాలయ ప్రవేశము

తిరువాన్కూరు మహారాజులుంగారు వయస్సున చిన్నవారైనను, వారిటే వలగావించిన మహోత్కృష్ట మతోపకారము వారికీర్తిని అజరామరముగా ప్రపంచమంతటను వ్యాపింపజేయునట్టిది బుద్ధభగవానునితర్వాత హిందూమతములో నింతటి గొప్పమార్పు కలుగలేదని నిస్సందేహముగా జెప్పవచ్చును.

ప్రపంచమందు ఇంచుమించుఅన్ని దేశములలో నిట్టిసమస్యయొకటి బయలుదేరుచువచ్చినది. రోముసామ్రాజ్యములో "ప్లెబియనులు" అనుశూద్రజాతికి హక్కులులేకపోగా ఆప్లెబియనులు ఒకయుద్ధానంతరము రోమునగరములో ప్రవేశింపక నగరసమీపమందలి గుట్టపై రికార్కా వేసిరి. ఆదెబ్బతో సర్వహక్కులను మనబ్రాహ్మణులవలె అనుభవించుచుండిన "పెట్రీషియను"లుఅను జాతివారు భయపడి వారిహక్కులు వారికిచ్చి వారి కప్పటినుండి సరియైనమర్యాద గావింపదొడగిరి. అమెరికాదేశములో ఆఫ్రికానుండి మోసముచేతనేమి, బలవంతముగానేమి, తుపాకిమొనతో నేమికొనిపోబడినవీగ్రోలు బానిసలుగా అమ్మబడిరి. ఈమనుష్యవ్యాపారములో పాలుగొన్నవారలలో ముఖ్యులు ఇంగ్లీషువారును, స్పెయినువారును, ఫ్రెంచివారును. ఈబానిసలుఅమెరికాలో నుండిపోయి చాల ఘోరములననుభవించిరి. అబ్రహాంలింకను అను మహాత్ముడు ఆదేశమందు మంత్రిపదవిని బొందిన ఒక్కవేటున ఈబానిసవ్యాపారమునురద్దుచేసి ఇకముందు మాదేశములో బానిసలుగా నెవ్వరును నుండకూడదని శాసించిరి. ముసల్మానుల రాజ్యములలో బానిసలు విశేషముగానుండిరి. కాని క్రమక్రమముగా వారును ఈపద్ధతివలన నష్టము నుగమనించి ఆయాచారమును మానుకొనిరి. ఇటలీదేశములో రెండుమారులు బానిసలు తిరుగుబాటుచేసి తమహక్కులకై గొప్పయుద్ధముచేసిరి. జపానులో సన్నమొన్నటివరకు మన అస్పృశ్యులవంటిజాతి యొకటియుండెను. అది తమజాతీయతకు చాలభంగకరమనిగమనించి జపానీయులీహేయమైన యాచారమును తొలగించుకొనిరి.

కావున మన హిందూసనాతనులు ప్రపంచచరిత్రపై యొకదృష్టి సారించి పైన సూచించిన విషయములనుండి గుణపాఠమును నేర్చుకొనవలెను. హక్కులను ఉత్తమాటలకు ఎవ్వరును ప్రసాదించరు. అవి సాధించుకొనవలసియే యుండును. హరిజనులు ఎంతహేయముగా తమ్ముజూచినను హిందూమతమును వదలకున్నారు. అది వారిక్షేమకు భక్తికి తార్కాణము. కాని వారు స్వయముగా ప్రార్థించినకొలది సనాతనులు విజృంభించుచువచ్చిరి. అంత అంబేడ్కరువంటి నాయకులు బయలుదేరి సంచలనము ప్రారంభించిరి. అన్యమతములో హరిజనులు ప్రవేశింప మొదలుపెట్టిరి. దాని పరిణామమెంత నష్టకారియో సనాతనులకు కొంచెముకొంచెము మనసుకు రాదొడగినది. ఇంకనుపూర్తిగా రాకుండిన, ఇకముందైనను అనుభవించి తీరుదురు.

వింధ్యకృష్ణానదులదాటి దక్షిణాపథము ప్రవేశించుకొలది హిందువులయొక్క ఘోరాచారముల ప్రాబల్యము విశదమగుచుండును. అరవలలో మళయాళీలలో, చాల దురాచారములుప్రబలియున్నవి. శూద్రులకుకూడ సామాన్యహక్కులు దొరకవు. బ్రాహ్మణులయిండ్లలో శూద్రులకు గదులు అద్దెకీయరు. అనేకస్థలములలో బ్రాహ్మణహోటళ్లలో శూద్రుల కన్నముపెట్టరు. మళయాళదేశములో అస్పృశ్యతకుతోడు అదృశ్యతకూడ కలదు. మనప్రాంతములలో హరిజనుల నుముట్టముకాని వారిని మనము చూడనైనచూతుము. మళయాళములో ౧౦౦౦ అడుగులదూరముననే హరిజనులుండవలెను. దేవాలయములచుట్టునుండు వీధులలో వారు పోనేపోకూడదు. వారిపై ప్రసరించినగాలి అపవిత్రమైన దేవుని మైలచేయదా? హరిజనులు బ్రాహ్మణులుండువీధులలో నడువనేకూడదు. భూలోకదేవతలకు చండాలురదర్శనము అపచారము కావింపదా? ఈపరిస్థితులనుండి తప్పించుకొనుటకై అనేకహరిజనులు క్రైస్తవులైపోయిరి. అందుచేతనే ఈనాడు తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానములలో నూటికి ౨౫ మంది క్రైస్తవులు కనబడుచున్నారు. అయితే క్రైస్తవులైనంతనే అస్పృశ్యత పోవునా? సంపూర్ణముగాపోవును. భూలోకనిలింపులకుగాని, శిలారూపముతో స్థావరముగా చలనరహితముగా పెద్దపెద్ద దేవాలయములలో నెలకొన్న స్వర్లోకనిలింపులకుగాని క్రైస్తవులపైవీచినగాలి క్రైస్తవులకాలిక్రింది దుమ్ము దేవుకొనిపోయి వీచినను పర్వాలేదు.

పరిస్థితులిట్లుండ దేవాలయప్రవేశసమస్య ప్రధానమయ్యెను. అదేమళయాళములో గురువయ్యూరు, వైకోం అను రెండుస్థలములలో దేవాలయప్రవేశమునకై హరిజనులు సత్యాగ్రహము చేసిరి. సనాతనులకు చెవి వెచ్చనయ్యెను. ఇందేమో ప్రమాదమున్నదని అస్పష్టమయ్యెను, దక్షిణమున దేవాలయములకున్నంత ప్రాముఖ్యత మరెచ్చటనులేదు. తిరువాన్కూరులో (అంతచిన్న సంస్థానములో) ౧౦౦౦ దేవాలయములకుపైగా సర్కారీ దేవాలయములున్నవి. తదితరములెన్నో? ఈసర్కారి దేవాలయములలో అనంతపద్మనాభదేవాలయము, శుచీంద్రము, వర్కలే జనార్దనమువంటి దేవాలయములలో ప్రతిదినము బ్రాహ్మణుల కుచితభోజనము ప్రతిశనివారము పంచపరమాన్నయుక్తభోజనమును, శిరస్నానార్థము కొబ్బెరినూనెయు, సీకాయయుఉచితముగా ప్రసాదించబడును. అందుచేత ఒక్కప్రక్క జాతిమాత్రోపజీవులు, ఉదరపరాయణులును వేరొకప్రక్క అన్నసూరామచంద్రాయని మలములమూడు అంతేవాసులును బహుళమైరి.

కాలపరిపక్వమయ్యెను. హిందూమతమునకు పూర్వశోభ చేకూరవలసిన దినములు వచ్చెను. తిరువాన్కూరు మహారాజులుంగారికి వారి పవిత్రమాతకును దేవుడు దివ్యసంకల్పము కలిగించెను. దేవాలయప్రవేశమునకు హరిజనులకుకూడ అధికారముకలదని శాసించిరి. ఇన్నివేలయేండ్లనుండి కేవలము శిలలే గుళ్లలో నుండినచోట నేడు దివ్యవిగ్రహములు శక్తియుక్తమై గోచరమగుచున్నవి. ఇప్పుడు నిజముగా తిరువాన్కూరు యాత్రాయోగ్యస్థలమైనది. అనంతపద్మనాభుడు సుమారు ౨౦౦౦ ఏండ్లక్రిందట ఒక హరిజనునిచేతనే నెలకొల్పబడియుండెను. కాని అపద్మనాభునికి ఈరెండువేలయేండ్లతర్వాత ఆజాతివారికి దర్శనమీయ బుద్ధిపుట్టినది. ఈయాజ్ఞనుగావించిన మహారాజులుంగారు అశోకునికన్న మించిన కీర్తిని గడించిరి. ఈమహారాజులుంగారు ఇంకేమహోపకారకార్యము చేయకున్నను ఇదొక్కకార్యముచేతనే ఏరాజులుగాని, మహారాజాధిరాజులుగాని గడింపని యశస్సును శాశ్వతముగా గడించుకొనినారలు.

సనాతను లెంతయార్భాటముచేయుదురోయని యనేకులు దిగులొందిరి. కాని సనాతనులుమాత్రము తమ బాగోగులు గుర్తించుకొనవారుకారా? దేశమంతటను హిందూసంఘము సంస్కారమునకు సిద్ధముగానున్నది. తిరువాన్కూరు మహారాజువంటివారే అవసరమైయున్నారు. ధైర్యముచేసి సంస్కారులు ముందడుగు—గట్టిగామోపి— వేయుచువచ్చిన దానికి తిరుగుండనేరదు.

ఈదేవాలయ ప్రవేశాజ్ఞానంతరము మొన్ననే జగద్విఖ్యాతపండితుడు ఐర్లాండుదేశీయుడు, మహాకవి, పవిత్రహృదయుడు సుమారు ౨౧ ఏండ్లనుండి భారతదేశసేవజేసినవాడునునగు డాక్టరు జేమ్సు కజిన్సుగారు తమ క్రైస్తవ మతమునువదలి "జయరాం" అను హిందూనామమును స్వీకరించి ఆర్యవేషముతో (అనగా అంగీ, ధోవతిలో) హిందూమతసంస్కారమునొంది అనంతపద్మనాభస్వామి దర్శనము గావించుకొనిరి. ఈ పండితుడు మతవర్తనము ఏదో ఆవేశములో మైమరచి చేయలేదు. ఈనాడు మనదేశములో మతమును అమ్ముకొనువారు, మతమును కొనుక్కొనువారు మతమును ప్రాతఃస్మరణీయులవలెమార్చువారు, కైపులో మతపరివర్తనము, వలచినస్త్రీకై మతపరివర్తనము చేయువారు నగరములందేకాక గ్రామములందును కనబడజొచ్చినారు. కాని మన సుప్రసిద్ధ కజన్సుడాక్టరుగారు తమ మతపరివర్తనకాలములో ఏమని సెలవిచ్చిరో వినుడు.

"దేవాలయ ప్రవేశాజ్ఞయొక్క యుద్దేశమేమన, ప్రతిహిందువును—తన వర్ణాశ్రమస్థితియెట్టిదైనను సరే—మతసంబంధమైన ఆలయములన్నిటిలో ప్రవేశించుటకు హక్కునుపొందుచున్నాడు. హిందువేదాంతమును నేనుబహుకాలము అధ్యయనము చేసినందున, హిందువుల జీవితవిధానముతో నేను ౨౧ సంవత్సరములనుండి అలవాటుపడినందున, హిందువుల శాస్త్రీయాచారక్రియాకలాపములలో నేను పలుమారు పాల్గొనినందున, ఈ ౪౦ ఏండ్లనుండి శాకాహారిగానుండినందున, హిందువులకోరికలలో నాకు గాఢాభిమానమున్నందున, హిందూవిజ్ఞానమును సర్వత్రప్రచారము చేసినందున, యోగాభ్యాసము చేసినందున, సాధర్మమును నిర్వహించి వేదవాదతత్పరమైన మోక్షప్రాప్తికి నేను ప్రయత్నించుచుండినందున, నేను దేవాలయ ప్రవేశాధికారము పొందుటకు స్వత్వము కలిగియున్నాను.

. . . .

ఈనాడీదేవాలయ ప్రవేశపుటాజ్ఞవలన హిందూమతము ప్రపంచమతముగా పరిణమించినదని నిరూపించుటకు నేనుబూనుకొనియున్నాను."

ఈయనుభవజ్ఞుని ప్రమాణవాక్యములను హిందువులు—సనాతనులు, సవర్ణులు, అవర్ణులు— అందరును బాగుగా మననము చేయవలసియున్నది. మాటమాటకు హిందువుల దూషించువారు, అడుగడుగునకు మతము వదలిపెట్టుదుమని బెదరించువారు, మావర్ణాశ్రమాచారములు మంటగలసెనోయని నెత్తినోరుకొట్టుకొని కూతలువేయు కుహనాచారులు, సందుగొందులలో సంచులవిప్పి తెల్లనిబిల్లలతో మతక్రయవిక్రయదుకాణములను సాగించువారు ఈమహాకవియొక్క వాక్యములను మాటిమాటికిచదివి, అర్థము తెలిసికొని అవగాహనము చేసికొని ఇకనైనను సన్మార్గమునకు వత్తురని నమ్ముచున్నాము.

"సత్యమేవ జయతి"
నానృతం"

——

షాదునగరువద్ద మోటారు, రైలు ప్రమాదము

——

మరి నలుగురు మరణము

——

గతగురువారము షాదునగరము—తిమ్మాపురముకడ్డ మోటారు, రైలుఢీకొనుటలో గాయపడి బొలారుం హాస్పిటలుకు పోబడ్డవారిలో మరినలుగురు మరణించిరనియు, అనగా మొత్తము మరణించినవారిసంఖ్య ౧౪ యని తెలియుచున్నది.

——

ఫెడరేషను విషయమై సంస్థానముల ఆలోచనలు

బొంబాయిలో హైదరీకమిటీవారి సమావేశము

బొంబాయి జనవరి ౧౫:—

హైదరీకమిటీవారు నేడు ఉదయము నిజాము గారి భవనమందు సర్ అక్బర్ హైదరీగారి యధ్యక్షతను సమావేశమైరి. సర్ ప్రభాశంకర పట్టాని, (భావనగర్) కే. ఎమ్. పణిక్కర (పాటియాలా) అబ్బాస్ (భోపాలు) ఆటల్ (జయపురము) సర్ బాపోన్న (ఇందూరు) సర్ కృష్ణమాచారి (బరోడా) సర్ మనూభాయి మెహతా (బికనీరు) కె. సి. నియోగి (మయూర్ గంజ్) ఎన్. పి. రాజగోపాలాచారి (మైసూరు) సూర్వే (కొల్హాపూరు) తాంబేర్ (సాంగ్లి) గారలుండిరి. తిరువాన్కూరు దివాన్ గారును, కాశ్మీరప్రతినిధియు రాజాలమని తం తివార్త లిచ్చిరి. కర్నల్ టాస్కొను, రష్బ్రూక్ విలియమ్సు న్యాయమూర్తి అడమ్సుగారలు ప్రేక్షకులుగా వచ్చిరి.

హైదరీకమిటీవారు సాయంత్రము ౬—౩౦ కు సమాలోచించిరి. ఈక్రింది ప్రకటన గావింపబడెను.

"౧౯౩౫ సం॥ పు ఇండియా ప్రభుత్వశాసనము విషయమై గతసెప్టెంబరు మాసమున గావింపబడియుండిన నిర్ణయములను యింకను విచారించుటకును, ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషనుయొక్క ముసాయిదాను చర్చించుటకును సంస్థానమంత్రుల యిష్టాగోష్ఠి సభ నేడు సమావేశమయ్యెను. నేటిసభలో హైదరాబాదు సంస్థానమువారి విజ్ఞాపనము నాధారముచేసికొని చర్చలుజరిగెను. సంస్థానములవారి వంగీకరింపవలసినదిగా కోరబడిన ఫెడరల్ లెజిస్లేటివ్ లిస్టు (ఫెడరల్ శాసనసభయే విషయములనుగూర్చి శాసనములు చేయదగునో తెలుపుపట్టిక) ను గూర్చియు సంస్థానములు ఫెడరేషనులో చేరుచో యేమిమినహాయింపు లవసరమను విషయమును గూర్చియు నేడు చర్చజరిగెను. ముఖ్యముగా ఎక్సైజువిషయమై వివరించు ౪౫ ఐటము దానికిని సామాన్య ఆదాయసమస్యలకును గల సంబంధములు విచారింపబడెను. పన్నులు విధించు నధికారములు, ఆర్థికసమస్యలు రేపువిచారింపబడును."

నేడు ౬ గంటలకాలము సమావేశమైన హైదరీకమిటీవారు ఫెడరల్ లిస్టులో ౪౭ ఐటములను పూర్తిచేసిరని తెలియుచున్నది. వీనిలో ముఖ్యమైనవి. ఎక్సైజు, ఆర్థికవసతులు సంధిహక్కులునైయున్నవి. సంధిహక్కులను గురించియు, ఫెడరేషనువారు ఈహక్కులను భంగపరుపకుండ రక్షించుకొనవలసిన అవసరమును గురించియు హైదరీవిజ్ఞాపనము (హైదరీమెమొరాండమ్) అనగా హైదరాబాదువారు గావించినవిజ్ఞాపనమందలి సూచనలు యేకగ్రీవముగా నంగీకరింపబడినట్లు తెలియుచున్నది. రేపు నీరిగి యిందువిషయమై చర్చయు, తీర్మానము గావింపబడునని తెలియుచున్నది. ఈతీర్మానము నాధారముచేసికొని ఇండియాప్రభుత్వము వారికి విజ్ఞాపనము గావింపబడును.

ఫెడరేషనులో సంస్థానములవారికి వదలబడిన ఆదాయవసతులవిషయమునను, ఎక్సైజ్ విషయమునను, ఆర్థికసమస్య విషయమును ఉత్సాహపూరితమగుచర్చ జరిగెనని తెలియుచున్నది

ఎక్సైజ్ విషయమై చర్చ జరిగినప్పుడు దినదినము పెరుగుచున్న సంస్థానముల యవసరములకుతగిన ఆదాయ వసతులేమియు ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషనుద్వారా సంస్థానములకు వదలబడలేదని ప్రారంభమునందే తెలుపబడెనని తెలియుచున్నారు, ఫెడరేషనులో సంస్థానములు చేరుటకుపూర్వము యిందువిషయమై తగిననిర్ణయము చేయబడవలెనని ఫెడరేషను స్థాపనమువలన సంస్థానములవారికి ఆదాయవసతులన్నియు తొలగింపబడుననియు, తమ ప్రజలపై పన్నులువిధించుటతప్ప సంస్థానములవారికి గత్యంతరముండదనియు చెప్పబడెను. కావున సంస్థానముల యవసరములకై యేవసతులువదలబడినవో స్పష్టముగా తెలుపవలెనని కోరుట యవసరమని చెప్పబడెను. ఇందువిషయమై చర్చరేపటివరకు ఆపుచేయబడెను.

(అ. ప్రె.)

భూములపైగల హక్కులవివరణము

క్రొత్తశాసనముయొక్క అమలు

మ.ఘ.వ. నిజాంప్రభుత్వమువారు ప్రకటనశాఖద్వారా ఈక్రింది కమ్యూనిక్కును ప్రకటనార్థమంపినారు:—

భూములపై ఎవరెవరికి ఎట్టిహక్కులున్నవో వివరించు "రికార్డుఆఫురైట్స్" పద్ధతినిఈరాష్ట్రములో ప్రవేశపెట్టు విషయమై మొదట ౧౩౨౧ ఫసలీలో ఆలోచించిరి. కానిఅనేక కారణములచే గట్టిపనియేమియు చేయజాలరైరి. కాని ఈమధ్యమునకల ఈవిషయమాలో చనమునవచ్చినది, న్యాయవిచారణశాఖవారును ఇప్పుడు ఒకదానికొకటి కలియని పలువురిసాక్ష్యములను ప్రాసికొని వాటినిపరిచూచి నిజముకనుగొనవలసియుండుటచే. తమ్ముకనులోతోచ్చినుట కు ప్రభుత్వమువారిచే అంగీకరించబడిన రికార్డులుండుటకై నమ్మదగిన రికార్డుఆఫురైట్సుపద్ధతి ఒకటిఉండుట అవసరమని అనేకపర్యాయములు ప్రభుత్వమువారికి సూచించినారు. కనుకఅందుకై మొదట బొంబాయిరాజధానిలో నిట్టిశాసనము నమలుపరచుటయందు మంచిఅనుభవము సంపాదించి, బొంబాయిరాష్ట్ర ప్రభుత్వసేవనుండి విరమించుకొనిన ఒకఅధికారి కొన్నిప్రత్యేకవిచారణలు చేయుటకై ౧౩౪౦ ఫ, లో నియోగించబడినారు. తత్ఫలితముగా ఇప్పుడేర్పడినశాసనము శాసనసభలో ప్రవేశపెట్టబడి ఆమోదించబడినది, అది హైదరాబాదునగరమునకుతప్ప తక్కిన నిజాంరాష్ట్రమంతటికిని వర్తించును. కానికొన్నిప్రాంతములలో శాసనము అమలుకువచ్చుటకుముందు, ఆసంగతిని జరీదాలో ప్రకటించెదరు. ఈ శాసన మిప్పుడు ఉస్మానాబాదు, ఔరంగాబాదు జిల్లాలలో ప్రవేశపెట్టబడుచున్నది. ఈ జిల్లాలలో పట్వారీలకు శిక్షణయొసగబడినది. మూలపత్రములను తయారుచేయుటకై ఇద్దరు భూమ్యాదాయ శాఖాధికారులు "రికార్డుఆఫురైట్సు" ఆఫీసర్లుగా నియోగింపబడినారు. ఇప్పుడు రికార్డుఆఫురైట్సు (భూములపై హక్కులను విశదపరచురికార్డు) దీవాని గ్రామములకు మాత్రమే తయారుచేయబడును. ఇట్లు ఇపుడు అనుకొనిబడినజిల్లాలలో పని పూర్తికాగానే, ఈపనులు తక్కినజిల్లాలలోకూడ ప్రారంభింపబడును. రికార్డుఆఫురైట్సును తయారుచేయుటకై చేయబడినశాసనము, దానిననుసరించి చేయబడిన నిబంధనలు—వీటిప్రకారము మొట్టమొదట జనులకు విషయమును తెలియజరచి. గ్రామాధికారులు వారలనడిగియు, తమకుచూపించబడినపత్రములను చూచియు మొదట ఉరామరికగా ఒకరికార్డును తయారుచేయవలెను ఈమొదటిరికార్డును ప్రత్యేక తహసీల్దారులు పరీక్షించుటయేగాక వివాదాస్పదము లైనసందర్భములను బహిరంగముగ విచారణచేసి తీర్పు చేయుదురు, ఇట్లు తయారుచేయబడిన రికార్డు ఆఫురైట్సును చూచుకొని ఆక్షేపణలు తెలుపుకొనుటకు అవకాశమిచ్చుటకై రెండు నెలలు ఉంచబడును. తర్వాత తాలూక్దారు అజ్ఞచే దాని మంచిప్రతి వ్రాయించబడును, తర్వాత తాలూక్దారు నిర్ణయించిన తేదినాడు, వారే నిర్ణయించుచోట, వారుగాని వారి సహాయాధికారిగాని ఆరికార్డునంతయు గ్రామజనులకు చదివి వినిపించెదరు. సిమ్మట తప్పులని అంగీకరించబడినవాటిని సవరణచేసి. దానిపైసంతకముచేసి, అదిసక్రమముగా అమలుకు వచ్చినట్లు తీర్మానము చెప్పెదరు. మరియు ఈ రికార్డుఆఫురైట్సు శాసనముప్రకారము ప్రతిగ్రామములోనుభూమిపైగల స్వామ్యప్రహక్కు, లేక ఉపయోగించుకొనబడుచున్న భూమిపైగల ఇతర హక్కులు, భూమిపన్ను, మక్తా, భూమితో ఎట్టిసంబంధము ఎంతవరకుగలదుఅనువిషయము అభూమిపైగల అప్పభారములు పూర్తిగారికార్డుచేసియుంచవలెను. భూమిపై ఎటువంటిహక్కు గాని లభించినవారలు, అట్లు లభించిన వాటినుండి మూడు నెలలలోగా నోటిమాటగాగాని, పత్రములోగాని గ్రామపట్వారీకి తెలియజరచవలెను. ఈహక్కు రిజస్టరు పత్రముద్వారా లభించియుండినచో, తెలిసికొనదగిన సమాచారమంతయు రిజిస్ట్రేషన్ అధికారులనుండి తెప్పించుకొనవచ్చును. కాబట్టి తామే తెలియబరచవలసిన అవసరముఉండదు. పట్వారీ ఆసమాచారమును తెలిసికొనినతర్వాత వాటిని అందుకై ప్రత్యేకముగనుంచబడు ఒకరిజస్టరులో చేర్చును మరియు అతడు తనకు విషయము శాసనములో నిర్ణయించబడినప్రకారము తెలియకున్నను.ఏవిధముగనైనను తెలిసిన అట్టిక్రొత్తహక్కుల విషయములన్నింటినికూడ ఆ రిజస్టరులో రికార్డుచేసియుంచవలెను. ఇట్లురిజస్టరులో చేర్చిన తర్వాత పట్వారి ఆసంగతిఎవరికిఅవసరమో వారలకు తెలియబరచును. ఈవిషయమై ఎవరికైనను ఆక్షేపణలున్నచో,ఆయాక్షేపణలను "వివాదాంశములరిజస్టరు" అను ప్రత్యేకరిజస్టరులో వ్రాసియుంచును. అట్టిఆక్షేపణలను ప్రభుత్వముచే నియోగించబడిన ఒకఅధికారి, "మ్యూటేషన్సు రిజస్టరు"లోని విషయములను "రికార్డుఆఫురైట్సు"రిజస్టరులోనికి మార్చుటకు ముందుగా ఆలోచించి పరిష్కరించును, భూమిలో హక్కు పొందిన అవిషయమును అధికారులకు తెలుపనివారుగాని, రికార్డును తయారుచేయు అధికారికిగాని తయారుచేసినదానిని సరిజూచు అధికారికిగాని సహాయపడుట కవసరమగు సమాచారమునుగాని,పత్రములనుగాని,దాఖలు చేయనివారలుగాని తాలూక్దారు యొక్క ఇష్టము ప్రకారముపాలకుమించని జుర్మానాకు పాత్రులగుదురు. ఈజుర్మానాను భూమి పన్నువలెనే వసూలు చేయవచ్చును.

రికార్డుఆఫురైట్సు శాసనమందలి మరికొన్ని ఏర్పాట్లప్రకారము భూములకు సంబంధించిన అన్నిదస్తావేజులలోను, అర్జీలలోను ప్రభుత్వముచే అంగీకరించబడిన రికార్డ్సుప్రతులనుకూడ చేర్చవలెను. ఈరికార్డుఆఫురైట్సునందలి విషయములు వ్యతిరేకమైనది రుజువుచేయబడనంతవరకు సరియైనవే సరియైనవని తలచబడును. దివాని అదాలత్ వారు రికార్డుఆఫురైట్సులోని విషయమునందేదైనను సవరణచేయుటకు కొంతకాలము ముందు, అవిషయమును భూమ్యాదాయశాఖాధికారులకు తెలియజరచవలసియుండును.

పెద్దపెద్దభూమి అసులుగలవారికి రావలసిన మక్తాగాని,భూమిపన్నుగాని ఆతనికిరావలసినట్లు తెలుపుటకు రికార్డులో దాఖలాలేనిచో ప్రభుత్వమువారు దానిని వసూలుచేయుటకు తోడ్పడరు.

ఇప్పుడు చేయబడిన ఈక్రొత్తశాసనముయొక్క ముఖ్యలక్షణము లిట్లున్నవి. ఈరికార్డు ఆఫురైట్సు వ్యవసాయికులందరియొక్కయు, అందును విశేషముగా విద్యావిహీనులైన చిన్న రైతులయొక్క హక్కులను సంరక్షించుటకు తోడ్పడునని తలంచుచున్నారు. మరియుఈశాసనము ఇపుడు వంశపరంపరగా వ్యవసాయవృత్తిగలవారలనుండి భూములు ఇతరులహస్తగతమగుచుండుటను కొంతవరకైనను ఆపగలదు."

హైద్రాబాదులో ప్లేగుగల వీధులు

ఈక్రిందిభాగముల వీధులు ప్లేగుగలవిగా భావింపబడినవి:—

౧ మైసూరాలాల్ దర్వాజ, ౨ అందరోని లాల్ దర్వాజ, ౩ సర్వోదయనగరము, ౪ దాయిలఫా, ౫ లోయర్ ధూల్ పేట, ౬ సుల్తాన్ షాహివద్ద బోయిగూడెం, ౭ బైరోని గౌలీపురం ౮ లంగరుహౌసు, ౯ బేగంబజారువద్ద జోషీవాడ. ౧౦ షాలీబండ, ౧౧ చౌదాహౌజన్ని. ౧౨ షంషీరుగంజ, ౧౩ షకరుగంజ ౧౪ అఫ్జలుగంజ్ పేట, ౧౫ అందరోని గౌలీపూర ౧౬ అందరోని దూదుబౌలీ, ౧౭ రహీంపూర, ౧౮ అందరోని యాకూతుపూర. ౧౯ రాజదాన్ ఖాన్ పేట, ౨౦ మక్కానుసీదువద్ద లాడ్ బజారు, ౨౧ హరిబౌలి, ౨౨ సుల్తాన్ బజారులోని క్రొత్తబజారు, ౨౩ మంగల్ హాట్, ౨౪ ఇసామియాబజారు, ౨౫ సీతారాముపేట, ౨౬ అందరోని ఫతేదర్వాజ, ౨౭ మొగల్ పూర్, ౨౮ కౌగజీగూడ. ౨౯ మహబూబు మెహంది, ౩౦ షాకగంజ, ౩౧ శంకరుబజారు, ౩౨ బీబీబజారు, ౩౩ బైరోని దూదుబౌలీ, ౩౪ దేవుడీ మాయాజమీలా, ౩౫ ముస్తఈదుపూర, ౩౬ బైరోని దబీరుపూర.

ప్లేగు

ఆయా తేదులలో అర్ధరాత్రివరకు ప్లేగు తగిలినవారలయొక్కయు, మరణించినవారలయొక్కయు సంఖ్యలిట్లున్నవి. ౧౨-౪-౪౬ ఫ. ప్లేగు తగిలినవారు ౫ రు. చచ్చినవారు ౧ రు ౧౩-౪-౪౬ ఫ. తగిలినవారు ౫రు. ౨రు మరణము. ౧౪-౪-౪౬ ఫ. తగిలినవారు ౫ రు మరణించినవారు ౧రు. ౧౫-౪-౪౬ ఫ. తగిలినవారు ౪రు. ౨రు మరణము, ౧౬-౪-౪౬ ఫ. తగిలినవారు ౩ రు మరణించినవారు ౩రు.

మొత్తము తగిలినవారు ౨౧౬ మరణములు ౧౧౧.

[ప్లేగుశాఖ]

జయభేరి

ఇది శ్రీయుత కుసుమధర్మన్నగారి సంపాదకత్వమున ప్రకటించబడు తెలుగుపక్షపత్రిక. దీని ఉద్దేశ్యమంతయు, ఇపుడు అస్పృశ్యులనబడుచున్నవారలలో ఆత్మవిశ్వాసమును వృద్ధిచేయుటయే. ఈపత్రిక ఇందుకు అవలంభించుమార్గము అస్పృశ్యులనబడువారలు హిందువులవల్లె తమకున్యాయములగు హక్కులులభించనిచో తురకలలో కలియుట శ్రేష్ఠమని బోధించుచున్నది. దీనిసంవత్సరచందా రు ౧-౦-౦ విడిపత్రిక అర్ధణా దొరకునోటు. "జయభేరి, ట్రాంపురోడ్డు, రాజమండ్రి"

ఆదిహిందు

ఈపత్రికయొక్క మొదటిసంచిక వెలువడి మాకార్యాలయమలంకరించినది ౧౯౩౯ సం॥ము మొదలుకొని మాడెండ్లు నిజాంరాష్ట్రియులయొక్కయు, ప్రత్యేకముగ ఈరాష్ట్రమందుగల ౨౫ లక్షల ఆదిహిందువులయొక్కయు అభివృద్ధికై ప్రచారముచేసి, సంపాదకులగు భాగ్యరెడ్డివర్మగారు జబ్బుబడి చికిత్సకై దేశాంతరగతులగుటచే ఆగిపోయిన "భాగ్యనగర పత్రిక" యొక్క జన్మాంతరముగ ఈ "ఆదిహిందు" గ్రహించబడినట్లు మొదటిసంచికలో విన్నవించుకొనుటయు, సంపుటము ౪ వదిగా లెక్కించుటనుబట్టియు కనపడుచున్నది ఈసంచిక ముఖపత్రముపై మ ఘ వ. నిజాం ప్రభువుగారి చిత్రము వేయబడియున్నది తర్వాత ఆదిఆంధ్రులను ప్రబోధించు ఒకగీతికయున్నది స్వవిషయమైనతర్వాత "సాహిత్య" సంబంధించిన "దేవదాసి" యను చిన్నకథయు, వర్ణవ్యవస్థనుద్వేషించు ఒకవ్యాసమును, కొన్ని ఇష్టాగోష్ఠివచనములు, తర్వాతివార్తలుగలవు మైసూరు మహారాజాగారిచిత్రమును, వారిటీవల తమఆస్థానములో తనితరులతో సమానముగ హరిజనులను గౌరవించినవిధముమగలవు ఈ వారపత్రిక వార్షికచందా రూ ౨-౮-౦ దొరకుచోటు— "మా. వె భాగ్యరెడ్డి, సంపాదకుడు, "ఆదిహిందు" చాదర్ఘాట్ బ్రిడ్జి, హైదరాబాదు [దక్కన్]"

క్రొత్త సంవత్సరపు క్యాలెండర్లు

ఈక్రిందివారలనుండి ౧౯౩౭వ సం॥పు క్యాలెండర్లను మేముకృతజ్ఞతతో వందుకొంటిమి

[౧] సెల్వన్ అండుకంపెనీ, ౬౨,సామిపిళ్లైస్ట్రీట్, చూలై, మదరాసు---వీరుపంపిన క్యాలెండరు అకుపచ్చ, ఎర్రపురంగుల అంకెలతో చూచుటకుచాల రమ్యముగా పెద్దసైజులో అచ్చొత్తించబడియున్నది

[౨] వెంకటరామా అండుకో, సికింద్రాబాదు---వీరిక్యాలెండరు కొంచెము ఎఱుపుధాతువగల కాగితములపై ఎఱుపు నలుపురంగుల అంకెలతో మొదటచెప్పిన క్యాలెండరుకంటె కొంచెము చిన్నసైజులో అచ్చొత్తించబడి రమ్యముగానున్నది.

[౩] హైదరాబాదు పయనీరుఅష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, ౯౩/౩, బాగఅమారోడ్డు, హైదరాబాదు దక్కన్ వారు----ఒల్లపై పెట్టుకొనుటకు తగినఅందమైన క్యాలెండరు పంపిరి ఈకంపెనీ నిజాంరాష్ట్రమున స్థాపించబడిన మొదటి భీమాకంపెనీ.

[౪] ఈ ఇన్షూరెన్సుకంపెనీవారే గోడకు తగిలించుకొను ఇంకొకక్యాలెండరు పంపినారు దానియందు హైదరాబాదులోని కొన్ని ముఖ్యములగు కంపెనీల ప్రకటనలు గలవు.

డాక్టరు కజిన్సుగారు జయరాంగారగుట

శ్రీమదనంతపద్మనాభ స్వామిని సందర్శించుట

త్రివేంద్రం జనవరి ౧౪ -

మదనపల్లిలో థియసాఫికలు కాలేజీప్రిన్సిపలు డాక్టరుజేమ్సు హెచ్. కజిన్సుగారు నేడుఉదయము హిందువులుకట్టుకొనునట్లు పట్టుపంచను కట్టుకొని మోకాళ్లదిగువవరకును వ్రేలాడుచున్న ఒక పెద్ద పట్టుచొక్కాను తొడుగుకొని శ్రీమదనంతపద్మనాభస్వామి దేవాలయమువద్దకువచ్చిరి హిందూప్రముఖులు చాలమందిగూడవచ్చిరి అపుడు వేదమంత్రములతో కజిన్సుగారికి హిందూమతదీక్ష ఇయ్యబడెను జయరాంఅను నామకరణముగూడ చేయబడెను తరువాత కజిన్సుగారికి స్వాగతమొసగుచు దివాన్ బహదరు వి ఎస్ సుబ్రహ్మణ్యయ్యరుగారు మాటలాడిరి

జయరాంగారి ప్రత్యుత్తరము

"హిందువులలో అన్నివర్ణములవారిని దేవాలయములోనికి రానిచ్చుటకే మహారాజాగారీప్రకటనను చేసిరి హిందూమతమునందలి వేదాంతశాస్త్రములను చాలకాలమునుండి అభ్యసించుచున్నాను. ౨౧ సంవత్సరములనుండి హిందువులకుటుంబములతో గాఢతమమగు సంబంధమును కలిగియున్నాను. హిందువులఉత్సవములలో మిక్కిలితరుచుగా పాల్గొనుచున్నాను విదేశములలో హిందువుల విజ్ఞానమునుగూర్చి ప్రచారము చేయుచున్నాను. హిందువులచిత్రకళయందు నాకుచాల ఆదరముకలదు. చాలకాలమునుండి నేను యోగాభ్యాసము చేయుచున్నాను ౪౦ యేళ్లనుండి కేవలము శాకాహారము నేతినుచున్నాను. నేను స్వధర్మనిర్వహణమునందు దీక్షబూనియున్నాను వేదములలో వర్ణింపబడినమోక్షమును బడయగోరి భగవత్ప్రార్థనాదులను జరుపుచున్నాను కావున హిందువులదేవాలయములలోనికి వెళ్లుటకు నాకుగూడ హక్కుగలదని నేను తెలుపుచున్నాను. అందులకు ఆనతిక్రమణీయమగు నిరోధమేమియును లేదు మహారాజాగారిదేవాలయప్రవేశప్రకటనవలన అఖిలప్రపంచ విఖ్యాతములగు మతములలో హిందూమతముగూడ నొక్కటియని నేనిపుడు తెలుపగలుగుచున్నాను హిందూమతధర్మములందు విశ్వాసముగలవారు హిందూమతధర్మముల ననుసరించుటకు వారిని హిందువులుగా నంగీకరించుటవలన హిందూమతమునకు నూతన వికాసమును నూతనోత్సాహమును సర్వసమత్వముగల అద్వితీయశక్తియునుగూడ కలుగగలదు. దీనివలన హిందూమతమున కధికముగు మేలుకలుగగలదు" అనిజయరాం [కజిన్సు] గారు నుడివిరి, హిందువులుకానివారు దేవాలయములలోనికి రాగూడదని మహారాజాగారి ప్రకటనయందుండుటచే నీదీక్షావిధినిజరిపిరి, అటుపిమ్మట జయరాంగారు మున్నగువారందరును దేవాలయములోనికి వెళ్లి శ్రీమదనంతపద్మనాభస్వామిని అర్చించిరి (ఆంధ్ర)

మరట్వాడా వార్తలు

టప్పాసుకూడామార్చవలెను

ఉస్మానాబాదు' ఇప్పండారు ౯ - ఈజిల్లాలోచేరిన ఓపాలను గ్రామములో ప్లేగు యుండుటచే గ్రామవాసులు గ్రామము ఖాలీచేసి దూరయవల నివాసము చేసియున్నారు దుకాణములు అక్కడనే పెట్టబడినవి— కాని టప్పాఖానా గ్రామములోనే కలదు— అందులో ఒకమున్షీమాత్రమేయుండును— ఖుతూతురసానులు లేరు— అందుచే వుత్తరములకొరకై గ్రామములోనికి వెళ్లవలసివచ్చుచున్నది—

గొల్లవానికి ఎనిమిదిపెట్టెల ధనము?

గుల్బర్గా, ఇప్పండారు ౬ - ఈజిల్లాలోచేరిన జాగీరుగ్రామమగు కల్యాణికిసమీపములో ధనోరాఅను గ్రామములో నొకగొల్లవాడు మూడులక్షలవరకు పెట్టుబడిపెట్టుచు చాలాపలుకుబడిగలిగియుండెను— ఈద్రవ్యమంతయు అతను కష్టార్జితముగా గడించినదే అతడు నిరాడంబరముగా గ్రామము వెలుపల నివాసయోగ్యముకానటువంటిస్థలములో ఒకచిన్నగుడిసెవేసుకొని తనద్రవ్యమంతయుసమీపములోగల తంగేడుచెట్టుక్రింద పాతియుంచి రాత్రింబవలు కాపలాచేయుచుండువాడు— అతనికి యిరువురుభార్యలు, ఒకకొడుకు, ఒకకుమారుడు ఉండిరి— వీరందరిపై నెల ౧కి భోజనము, బట్టలు మొదలగు అవసరములు మూడురూపాయిలతో వెళ్లబుచ్చువాడు— అతడుఇటీవల మంచమెక్కుటచే ఇతనిజీవితములోనే ఉన్నఆస్తి పంచుకొనుటకు భార్యలు ఆలోచించిరి— కాని వారికి అతను నడుముకట్టినకాశము చేతులకీయ వలనుపడలేదు చివరకు వాడు చచ్చినతర్వాతసహితము ఆకాశము చేతులకీయుటకు చాలా ప్రయాసజరిగెను— వారసులు, శత్రువులు, ఆనాయాపయలు మొదలగువారిమధ్య పెరిగిపోయెను— ద్రవ్యాపహరణకై పలువిధముల కృషిచేసిరి— చివరకు కల్యాణి పోలీసు సబ్ఇన్స్పెక్టరుగారువెళ్లి నాలుగురోజులు ఆగ్రామములోనుండి ఉన్నద్రవ్యమంతయు ఒకచోకూర్చిరి— పాతరలోనుండి ఎనిమిదిపెట్టెలు బయల్పడినవి— వానిలో బంగారునగలు మరియురూపాయలు నిండుగానుండెను— ఆపెట్టెలనుండి ధనముతీయుటకు ఒకరాత్రంతయు పట్టెను—

తాబీపైరులుకూడా చెడిపోయినవి

రాయచూరు ఇప్పండారు ౬:- కొన్నిరోజులనుండి చలిఎక్కువైనది— కొంతనష్టము చేకూరునటుల రైతులు భయపడుచున్నారు— నష్టముకలిగించుచున్నది—ఖరీఫుపంటలతో చాలానష్టపడి తాబీపైరులపై ఆధారపడియున్న రైతులు ఈచలిచే పంటలుచెడి నిరాధారులైపోయినారు— తాబీపైరులలో కొన్ని చాలావరకు చెడిపోయినవి.

తిరువాన్కూరుకు విశిష్టయాత్రికుడు

గాంధిమహాత్ముని వచనము

త్రివేంద్రము జనవరి ౧౩ —

మహాత్మాగాంధి శ్రీమతి రాజకుమారీ అమృతకౌరు మహాదేవదేశాయి ప్యారీలాలు, మహాత్ముని మనుమడు కన్హుగాంధి జనకునారాయణ ఠాకూరు వారలు నిన్న సాయంకాలము వచ్చిరి వారు రైలుదిగినవెంటనే రైల్వేస్టేషనుకు ఎదుటనున్న మైదానమునందు గొప్పబహిరంగ సభ జరిగినది అసభకు పెక్కువేలమందివచ్చిరి

ఆసభలో శ్రీవేంద్రము మునిసిపాలిటీవారు సన్మానపత్రమును సమర్పించిరి దానికిమహాత్ముడిటుప్రత్యుత్తరమిచ్చెను



మహాత్ముని ప్రత్యుత్తరము

"తిరువాన్కూరు సమస్థానమువారి పరిపాలనక్రిందనున్న సకలదేవాలయములలోనికి హరిజనులకుగూడ రానివ్వవలెనని సంస్థానాధికారులు ప్రకటించినందున మహారాజాగారిని రాజమాతగారిని దివాను గారినిస్వయముగా అభినందించుటకు విశిష్టయాత్రికునిగా నేనిచటికి వచ్చితిని

మహారాజాగారి ప్రకటనవలన యీ సంస్థానమునందలి ప్రజలపైనిమిక్కిలి ప్రబలమగు బాధ్యతయేర్పడినది ఈప్రకటనయనుసరించి నెరవేర్చుటకుగాని మానుటకుగాని ప్రజలేబాధ్యులై యున్నారు హరిజనులుగూడ దేవాలయములకు పోవలెను ... దేవాలయములకు వెళ్ళవలెను ... నెరవేర్చవలెను తిరువాన్కూరు సంస్థానమున హిందువులలో ... నేను నమ్ముచున్నాను"

దేవాలయప్రవేశ ప్రకటనను గావించినందులకు మహాత్ముడు శ్రీమహారాజాగారిని ... దివానగు సర్ సి పి రామస్వామి అయ్యరుగారిని శ్లాఘించెను

అవంతరము తేనవిడిదియగు ... మహాత్ముడుపోయెను ... సంస్థానమునొక్క అతిథిగా నుండెను

సంక్రమణఫలములు

సింహవాహనము ఫలం మృగములనాశించుట తెల్లనివస్త్రము ధరించుటవలన ఆరోగ్యము కస్తూరిగంధము పూసికొనుటచే స్త్రీల కశుభము బంగారుపాత్రలో పాయసాన్నమును భుజించుటచే బంగారము వశించుటయు రోగభయమును ఆయుధఫలముయుద్ధభయము గమనఫలం అప్రాంతదేశములకరిష్టము శుక్లపక్షఫలము ప్రజలకురోగభయము రాజులకు యుద్ధభయము తిథిఫలముదుర్భిక్షము వారఫలముశుభము నక్షత్రఫలము దొంగలవలనభయము యోగఫలం విశేషవర్షము కరణఫలం సౌఖ్యము

సంక్రమణ నక్షత్ర ఫలములు

అశ్విని మాఘ మూలజన్మ నక్షత్రములవారికి లాభము భరణి పుష్య పూర్వాషాఢ నక్షత్రములవారలకు ప్రయాణము కృత్తిక హస్త ఉత్తరాషాఢ బంధనము రోహిణి హస్త శ్రవణ మృగశిర ఆర్ద్ర చిత్త స్వాతి ధనిష్ఠలకుఐశ్వర్యము సుఖము గలవారు పునర్వసు విశాఖ పూర్వాభాద్ర రాజపీడ పుష్యమి అనూరాధ ఉత్తరాభాద్ర రోగము ఆశ్లేష జ్యేష్ఠ రేవతులకు లాభము

పిల్లలసభ లొల్లిలుండును!

బొంబాయిలో ఇటీవల బొంబాయి రాష్ట్రవిద్యార్థులసభ జరిగినది అందు ... తీర్మానము లామోదించబడెను చక్రవర్తిగారి పట్టాభిషేకమును బహిష్కరించవలెననునదియొకటి సామ్రాజ్యాధికారమును నిరసించవలెనను దిఒకటి స్వదేశవస్తువులేవాడవలెననునదియొకటి క్రొత్త రాజ్యాంగవిధానము గ్రహించుటమాను చేయవలెనను దొకటి సామ్రాజ్యములకొరకై చేయు యుద్ధమునందు పాల్గొనరాదను దొకటి మనదేశమందు రాష్ట్రములశాసనసభలకై జరుగనున్న ఎన్నికలలో సామ్రాజ్యప్రతికూలురకే విద్యార్థులు ఓట్లివ్వవలెనను దొకటి తీర్మానములలోగలవు ఈ కడపట చెప్పబడినదానివిషయమై చాలదీర్ఘచర్చజరిగెను సామ్రాజ్య ప్రతికూలురెవరు వారిని వరుసకీనాటికె యత్నించుచున్నారో అప్పుడు ఎవనికిఓటిచ్చుటయను సంశయ ముదయించును గాన సామ్రాజ్యప్రతికూలురనుమాట తీసివేసి కాంగ్రెసువారికి అని చేర్చుట మంచిదని ఒకరుసూచించిరి కొందరుకాదనిరి చర్చసాగి కొందరు కోపావేశములుహెచ్చి ఒకరినొకరు తిట్టుకొనిరి అంత గందరగోళము ప్రతినిధులు అధ్యక్షులవారికినిరసనము తెల్పి సభనుండి లేచిపోయి బయట జయజయధ్వానములను చేసిరి తర్వాత సభలో సద్దుబాటు జరిగెను గాని కాంగ్రెసు తీర్మానము త్రోసివేయబడెను

సంస్థానములు విధించు సుంకముల భారము

సెంట్రల్ రెవిన్యూ బోర్డు సభ్యునకు దక్షిణ యిండియా వాణిజ్య సంఘమువారి ... ...

మద్రాసు జనవరి —

(౧) స్వదేశసంస్థానములవారు కొన్నిసంస్థానపు సరిహద్దులలో ... వస్తువులపై సుంకము విధించి పన్నులను వసూలుచేయుచున్నందున బ్రిటిషిండియా వ్యాపారమునకు కష్టములు కలుగుచున్నవి ముఖ్యమైన రేవుపట్టణములలో విదేశపు ... భారతదేశమునందు అన్ని సంస్థానములు క్రొత్తరాజ్యాంగ విధానమునకు ... ఫెడరేషనులో చేర్చబడిన ... పరస్పర సౌకర్యములతో దేశీయవ్యాపారము ... అవకాశమేర్పడగలదు ... సంస్థానములవారు ... పద్ధతిని ... ఫెడరేషనులోచేరినను సౌకర్యములతో మొదలైనవి ... దక్షిణ యిండియా వాణిజ్యసంఘమువారు ...

(౨) వస్తువులపై పన్ను విధింపబడు పద్ధతి యింకను అందరికి అనుకూలమగునట్లు ఏర్పాటు చేయబడియుండలేదు సామాన్యముగా వస్తువులు దిగుమతిచేయబడినప్పుడు వాటిపై ... పన్ను విధించుట ఉచితము ... కాదని ... పోవచ్చును

... వస్తువుల ... పన్ను విధించుట ఉచితము

దిగుమతికాబడువస్తువులవివరములు పూర్తిగ తెలియపరచబడుట ఉచితము భారతదేశపు వ్యాపార ట్రేడ్ మార్కుల చట్టము యింకను బాగుగ అమలు జరుపవలసియున్నది యునైటెడ్ కింగ్డం వస్తువులు కొన్ని దిగుమతి కాబడినను వాటివివరములు పూర్తిగ తెలియపరచబడకపోవుట అనుచితము [ఆంధ్ర]

గ్రంథవిమర్శనం

నిజాము రాష్ట్ర పరిపాలనము

—

గ్రంథకర్త

శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు, బి.ఏ.,బి.ఎల్., గోలకొండ ముద్రాక్షరశాల — ట్రూపుబజారు — హైదరాబాదు [దక్కను]

౯౦ పుటలుగల గ్రంథము, వెల రు౦-౬-౦ గోలకొండ పత్రిక చందాదారులకు ౦-౪-౦ మాత్రమే నిజాంరాష్ట్రమున రాజకీయ సాంఘిక, భాషావిషయములలో సేవచేయుచున్న ఆంధ్రప్రముఖులలో శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు ప్రధానులు వీరు వ్రాసిన ఈ గ్రంథము నిజాంరాష్ట్రమందలి ఆంధ్రులకే గాక బ్రిటిషు ఇండియాలోని ఆంధ్రులకును ముఖ్యముగా ఆంధ్రదేశములోని అన్ని గ్రంథాలయములకును అత్యంతోపయుక్తమైనది. దేశీయసంస్థానములు, భారతచరిత్రమందలి, నిజాంరాష్ట్ర నైసర్గిక చరిత్ర నిజాము పాలకుల వంశవృక్షము, రాష్ట్రాదాయ వ్యయములను సూచించు కొన్ని పట్టికలు, జిల్లాల తాలూకాల వివరములు, శాసనసభ, బాబేహుకూమత్ [ప్రభుత్వకార్యనిర్వాహకవర్గము], ప్రభుత్వ కార్యాలయ విభజనము, వివిధశాఖలు, వాటివివరములు, రసిడెన్సి [బ్రిటిషు ప్రాతినిధ్యము], జాగీర్లు, జమీందార్లు, సర్ఫెఖాస్ (నిజాముగారి స్వంతజమీ—దాని ఆదాయము) మొదలగు పెక్కు విషయములు సామాన్యులకుగూడ బోధపడు సులభశైలిని సంగ్రహముగ వివరించిరి.

క్రీ॥శ ౧౭౨౧–వ సం॥లో ఢిల్లీ మొగలాయి చక్రవర్తి నిజాముల్ముల్కు అసఫ్‌జా గారిని దక్షిణ భారతదేశమునకు రాజప్రతినిధిగా నియమించెను. నిజాము ప్రభువుల వంశమునకు ఇతడే మూలపురుషుడు. నిజాముల్ముల్కు అనగా దేశముయొక్క విచారణచేయు వతనని అర్థము నిజామిశాహు ఇతనితరువాత నవాబులకు బిరుదయ్యెను ప్రస్తుతనవాబుగారు ఈ వంశమువారిలో ఏనిమిదవతరమువారు. ఇప్పుడు నైజాముగారికి బ్రిటిషుప్రభుత్వమువారు నామమాత్రముగనిచ్చిన బీరారుదేశపు కథయంతయు ఇందుకలదు

క్రీ॥శ ౧౮౫౩ సం॥లో సర్ సాలార్‌జంగుగారు ప్రధానమంత్రిత్వము స్వీకరించిననాటికి పూర్వము నిజాంరాష్ట్రముయొక్క స్థితిగతులను తదాదిగ కలిగిన అభివృద్ధియు విషయప్రవేశములను శీర్షికక్రింద క్లుప్తముగ తెలుపబడినవి నేటి నిజాము ప్రభుత్వపరిపాలనా విధానమును పునాదివేసినది ప్రధానమంత్రియగు సర్ సాలార్‌జంగుగారే ఈరాష్ట్రము భారతదేశ స్వదేశసంస్థానములన్నిటిలోను వైశాల్యములో నేమి జనసంఖ్యలో నేమి, ఆదాయములోనేమి పెద్దది దీనియొక్క వైశాల్యము ౮౨,౬౯౮ చదరపుమైళ్లు, సాలీనాఆదాయము రు ౮,౧౪, ౬౨,౦౦౦/లు జనసంఖ్య ౧ ౪౪,౩౬,౧౪౮, ఇందు ఆంధ్రులజనసంఖ్య ౬౯,౭౨,౫౩౪.

ఈగ్రంథమున పలుతావుల ఉర్దుపదములు వాడబడినవి వీనికి తెలుగు, ఇంగ్లీషు,అర్థములు గ్రంథముయొక్క చివరభాగములో వివరముగ వ్రాయబడినవి

(గ్రంథాలయ సర్వస్వము)

—

Speeches by Pandit Sri Kasinatha Shastri

—

శ్రీ కాశీనాథశాస్త్రిగారి (౨) ఉపన్యాసములు గ్రంథము ఇంగ్లీషులోనున్నది పుటలు ౧౫౮ సచిత్రము మంచి కాగితములు మంచి బైండు వెల ౧—౮—౦ దొరకుస్థలము మేనేజరు శ్రీ పంచాచార్య ఎలెక్ట్రిక్ప్రెస్సు మైసూరు

ఈగ్రంథము వీరశైవసిద్ధాంత ప్రబోధకమై యున్నది వీరశైవమతౌత్కృష్ట్యమును సర్వవిధముల ప్రబలకారణములతో నిరూపించు నుపన్యాసములు రెండిందు ప్రకటితమై యున్నవి ఈవిషయములనుబట్టిచూడ శ్రీకాశీనాథశాస్త్రిగారు చాలగొప్ప పండితులనియు వాదమందారి తేరినవారనియు వెల్లడియగును వీరశైవాభిమానము కలవారందరును ఈగ్రంథమును తప్పకుండచదువవలెను మేమీ గ్రంథమును చూచాగా చూచి ఏవో నాలుగుమాటలు వ్రాయబూనలేదు అందుచేత ఈ గ్రంథమందలి కొన్నివిషయములలో మాకుఆశ్చర్యమును, కొన్నిటిలో అవిశ్వాసమును, కొన్నిటిలో అభిప్రాయభేదములుకలవు ఎట్లన:—

పంచాచార్యులు లింగోద్భవులనుట మేము నమ్మము వీరయోనిజులుకారట మాయభిప్రాయమున ఇతరాచార్యులవలె వారును చారిత్రిక పురుషులే మన నిజామురాష్ట్రములో విశేషముగా ప్రచారముచేసి కాకతీయ సామ్రాజ్యకాలములోను, కల్యాణబిజ్జలుని కాలములోను నుండిన పండితారాధ్యులు ఎన్నడో కలియుగాదిలోనుండెనని చెప్పబూనుటను మేమొప్పము. ఆశ్చర్యమేమన అతిప్రాచీనములో మన హిందూమతము వీరశైవరూపమున ఈజిప్టులోని మెంఫిస్‌లోను బాబిలోనులోను. మక్కాలో మక్కేశ్వరనామముతోను, బ్రేజల్, ఇటలీ, గ్లాస్గో, ఫ్రిజియా, బొఖారా, మెసపటోమియా మున్నగుదేశములందంతటను నుండెనని ఫ్రెంచిపండితుడు ఆగులోయిఅనువాని గ్రంథమునుండి ఉదహరించినారు. ఇది మనకందరికిని సంతోషముకలిగించు విషయమే

నమ్ముటకుశక్యముకాని విషయమేమన ఔరంగజేబుచక్రవర్తి (ఇతనికి హిందూమతముపై ఎంతకట్టిద్వేష ముండెనో ప్రపంచానికే తెలిసిపోయినది) కాశీ దేవాలయమును ధ్వంసము చేయబోయి దేవుని భయంకరాకారము చూచి అదరిపోయి గొప్పగొప్పఇనాములు దేవాలయానికిచ్చివచ్చినట్లు దానశాసనమున్నదని గ్రంథములో వ్రాసినారు మరొకమారు గ్రంథముద్రణమైన ఆ సనదుఫోటోను మూలముతో ముద్రించినగాని మేమేమియు నిర్ణయింపజాలము.

ఇంకొక విచిత్రాశ్చర్యమేమన సుప్రసిద్ధ తిరుపతి వేంకటేశ్వరస్వామి వైష్ణవదేవుడు కాదట! మొదట వీరభద్రస్వామిగాను, శైవస్వామిగాను ఉండగా శ్రీరామానుజాచార్యులవారీదేవాలయమును వైష్ణవదేవాలయముగా మార్చి వీరభద్రస్వామిపైనుండిన శైవలింగాది చిహ్నములను కప్పి, పైపైన శంఖచక్రపు లోహచిహ్నములు కొంచి వారట అగులు చేసినే యిప్పటికినిశంఖచక్రాదులు లోహములేనట వేంకటేశ్వరుని పాదములలో లింగము ఇప్పటికిని కనబడుచున్నది కొన్నివందలకును ఉండెడిది. శ్రీ ప దితుపన వారిదగు శికరభాష్యములో నిట్లు వ్రాసినారట

"వేంకటేశ్వరస్య అభాసవష్ణుత్వం తదంగేషాగభూషణాది ధర్మాకారద్యోతనాత్ మూలవిగ్రహే శంఖచక్రాదిలాంఛనా నామదర్శనాత్ వీరేశ్వరస్య రామానుజకల్పిత వేంకటేశ్వత్వం రజ్జుసర్పవదాభాసమాత్రమేను కించితత్సాన్నిధ్యే శివలింగదర్శనాదీశ్వర శబ్దో వ్యవహ్రియతే"

ఇంతేకాదు అనంతపద్మనాభస్వామి. విఠలస్వామివిగ్రహాలపై లింగాలున్నవట

"అనంత । పద్మనాభస్యహస్తే లింగస్యధారణం। పాండురంగే తథావిష్ణౌ శీర్షేలింగస్యధారణం"


చారిత్రికదృష్టితో చూచు మావంటివారికి శైవ,వైష్ణవద్వేషాలతో జోక్యము బొత్తిగాలేదు. కావున మాకుఐక్యమే ప్రధానమని మనవిచేయుచు నీగ్రంథవిమర్శనమును ఇంతటితో పరిసమాప్తిచేయుచున్నాము.

—గో. ప. సం.

లింగధారణ విధి

ఇరదు లింగధారణసిద్ధాంతమున్ను, లింగధారణవిధియు సమంత్రకముగా పూర్తిగా ముద్రింపబడినవి. మొదటిది శ్రీ చిదిరెమఠము వీరభద్రశర్మగారిచే వ్రాయబడినది.ఈభాగములో "శిశ్నదేవ" సిద్ధాంతము చాల సమంజసము. బాగుగా సమర్థించినారు. వారనినట్లు పాశ్చాత్యులును, ప్రాచ్యులును లింగమన శిశ్నమని ఆర్యులు ప్రాచీనములో శిశ్నపూజ (Phallus worship) చేయుచుండిరనియు బూతులుతిట్టినారు ఇదంతయు కేవల మూర్ఖవిలసితమేయనియు, శిశ్నదేవులనగా కామభోగులనియర్థమేయనియు శాయణాది మహాపురుషుల భాష్యములనుండి బాగుగానిరూపించినారు. రెండవదానిలో సంస్కృతమంత్రాలు విధానయుక్తముగా వ్రాయబడినవి వెల ౬ అణాలు. దొరకుస్థలము. శివధర్మ గ్రంథమాల ౪౨౬౫, సజ్జన్ లాల్ స్ట్రీటు సికింద్రాబాదు దక్కను

గో. ప. సం.



ఎరువులు, పశువుల ఎముకలు

డాక్టర్ పింగళిలింబాద్రిరెడ్డిగారు

పశ్చిమఖండవాసులు ఎరువులలో పశుశల్యములచే ఎరువు సిద్ధముజేసి ఉపయోగించుటలో నేర్పు గాంచి ప్రత్యేక శ్రద్ధావులైరి. రసాయనవిద్యానిపుణులచే నిష్ణాతులైరి "ఫాస్ఫారస్" ముఖ్యమైన ఎరువుగా గుర్తించిరి. అట్టి "ఫాస్ఫరస్" [Phosporic] పదార్థము పశువుఎముకలతో సిద్ధమొనరించి అట్టి ఎరువువలన బంగాళాదుంప (ఆలుగడ్డ) మొల్లంగి చేమ గోబి వాంగి విత్తు మొదలగుపంటలు మిక్కుటముగా వృద్ధిగాంచిరి. జర్మనీ వాసులుగూడ దీనిని వాడుచున్నారు.

మనదేశసోదరులు వ్యవసాయమునకుపయుక్తమగుమనువులు చేజిక్కుచున్నప్పటికిని శ్రద్ధాబుద్ధులతో గమనించకుండుట కడుంగడు చింతాకరము. ఏలననగా పశ్చిమఖండవాసులిప్పటి పశువులబొక్కల [శల్యముల] ను ఏటేట ఎన్నిలో టన్నులటన్నులుగా తమ దేశమునకు తెప్పించుకొని వానిచే ఎరువుల సిద్ధమొనరించి వ్యవసాయమున శ్రద్ధ వహించకుండుటలో ఏమివివరము తెల్పెదగలదు?

ప్రస్తుత ప్రపంచమున రసాయనశాస్త్రములు కేటతెల్లముగా వ్యవహరింపబడుచుండియు, విలువగల పశువుల యెముకలవలని లాభములు గమనింపకుండుట మనదేశపువ్యవసాయదారుల భూస్వాముల దురదృష్టమును సూచించుచున్నది.

రసాయనశాస్త్ర ప్రచారమట్లుండ సామాన్యమైన రైతుకేవలము కూడ పశువులయెముకలవలని లాభము గుర్తించియేయుండును. ఎట్లనగా ఫలవృక్షముల పాదు నాటునప్పుడు పాదులలో కొన్ని ఎముకలను ఎరువులతోజేర్చి పూడ్చుటవలన కాయలు బాగుగా గాచునట. సర్వజన ప్రచారములోని విషయము సర్వసాధారణముగా వందరుజేయుచునేయుందురు. ఇట్టిది మనదేశమున పురాతనాచరణీయమే.

మనదేశపుమట్టిలో పుట్టి అట్టిమట్టిలో నుద్భవించిన గ్రాసములు మిక్కిలి నీటిని త్రాగి పెరిగి పెద్దవై చనిపోయినట్టి పశుశల్యములు విదేశముల కేగుచుండగా మనభూసారము వహితముగా తగ్గుచున్నదని ఏలభావించరదు? పోనీ ఎముకలనట్లే కొంతకాలమెక్కడి వక్కడనుపడియుండ నిచ్చినచో వానిని పుచ్చి మట్టిలోగలసి స్వయముగా మట్టిగామారి తగ్గుచున్న మట్టిసారమును కొంతగాకన్న కొంతవరకైనను [illegible] యుండుట కవకాశమేలుగా? ఇదిగమనించకుండుటే. ఇంటగల పక్వాన్నములవదలి పరులయుచ్ఛిష్టమున కాశించునట్లు జరుగవలసినచ్చును ఎప్పుడో వచ్చుచున్నదనవలె? వచ్చినది.

ఉత్తరఖండవాసు లీపశుశల్యములను యంత్రములతో అవుగానొనర్చి వాడి ఫలితమును బొందుచున్నప్పుడు వారికగు ఎగుమతి దిగుమతి వ్యయములు లెక్కకు మిక్కిలియగునుగదా? మనకన్నతో డబ్బుకర్చులేకుండ ఎల్లెడల చేజిక్కుచున్నవి అట్టివానిని వృధాబోనీయక ఇకనైన శ్రద్ధగలవారలమై యంత్రముల ద్వారా కొనకున్నను ఈక్రిందసూచింపబడిన సామాన్యవిధములలో సెరీతిగనైన ఎముకలచేసెనెరువులసిద్ధమొనర్చి వ్యవసాయముల తత్ఫలితము నభివృద్ధిజేయుచుండిన బాగని నామతము.

ఈక్రిందసూచింపబడిన విషయములు బహుసులభసాధ్యములు. ప్రతిపల్లెటూరి రైతుకూడా పశుశల్యములతో ఎరువుల సిద్ధము చేయగలడని నొక్కినొక్కి మనవిచేయుచున్నాడను.

౧. పశువులఎముకలను గొడ్డంత్రచేనైనా బాడిశలతోడనైనా చిన్నచిన్నవి ముక్కలు చూర్ణము చేయవలెను (లేదా సున్నము రుబ్బునాగ [డెంగు] లోనైనా కల్లములబడవేసి ఎద్దులగట్టి (అప్పుడు జాతిచే ప్పనయెడల ఎముకలు పగిలి చిన్నచిన్నవి ముక్కలుగానగును) వానినంతనిట్లే చేయుచునొకచో ప్రోగుచేయవలెను. దీనికితగినంతటిగోతి (బొంద) నొకదానిని నీరునిలువకట్టి మిట్టప్రదేశములో త్రవ్వించవలెను. గోతులు చదరముగా మూడుగజములకంటే తక్కువగాకుండ మూడుటడుగుల అట్టిగోతిలో మొదట అరఅంగుళము అమందముగా మట్టిని సమానముగా నేర్చి (పరచి) గోతి తోతునకు గలమూపోడుగు పైగా మించినట్టి చక్కనిపొడుగాటి గడల [కర్రల]ను లేదా వెదురుబొంగులను చదరముగా ప్రతిఅరగజమున కొక్కటి చొప్పున చక్కగా గోతియంతట నిలువుగా నిలువబెట్టి అటునిటు కదలకుండ చక్కగా పట్టుకొనియుండి కాల్చి చల్లార్చినట్టి (అనగా నీటితోతడపని) సున్నపురాళ్లపొడిని మూడంగుళములమందముగా గోతియంతట పేర్చి (పరచి) వలెను. అపై పైరీతిచేయబడినట్టి ఎముకలముక్కలను చూర్ణమును కలిపి నాలుగంగుళములమందముగా సున్నముపైగోతియంతట పేర్చవలెను. ఇట్లు పరచినప్పుడు తిరిగి కాల్చి చల్లార్చనట్టిసున్నమును మూడంగుళములమందముగా గోతియంతట పేర్చి అపై నాలుగంగుళములమందముగా తిరిగి ఎముకముక్కలను చూర్ణమును పరచవలెను. ఇట్లే గోతినిండువరకును వరుసవరుసలుగా సున్నమువిమ్మట ఎముకలపొడి అవిమ్మట సున్నము అగిగి ఎముకలపొడిపరచుచు రావలెను. భూమట్టమునకు కొద్దిగ తక్కువయుండగనే అనుకున పరచినతి ౬ అంగుళములమట్టిని గోతినంతట కప్పివేయవలెను. ఇట్లు గోతినింపుచున్నప్పుడుమాత్రము నిలువుగా నిలువబెట్టి పట్టుకొనియున్న గడలను (కర్రలను) మాత్రము అటునిటుకదలి వంకరటింకరగాకుండ చక్కగా నిలువుగాపట్టియుంచుటమాత్రము మరువరాదు.

ఇట్లు గోతినింపుట పూర్తియగుటతోడనే నిలువుగాఅరగజము చదరముగా గోతినంతటనిలువబెట్టబడిన కర్రలను బలముగా లాగివేయవలెను. ఇట్లు లాగివేసినయెడల కర్రలపోదులు గోతిఅడుగుమట్టమువరకును కన్నములు [బొక్కలు] పడియుండును. అట్టికన్నములద్వారా తిన్నగా నీటిని కుండలతో ధారగాపోయవలెను. ఈచొప్పున గోతియంతట కన్నములద్వారా నీటిని నింపివేసి అట్టికన్నములనుకూడా అరిగి మట్టిచే పూడ్చివేయవలెను. ఇట్లు కప్పబడినగోతినండి కనీసము ఆరుమాసములకు తర్వాత మూడగా "ఫాస్ఫేటు" పదార్థముతో కూడిన ఎరువు సిద్ధమగును.

౨ రెండవ విధాయకము

ఇదేవిధముగా సిద్ధము చేయునప్పుడు కాల్చి చల్లార్చని సున్నము పరచికప్పుటకుబదులు కట్టెబూడిదను పరచుచుకప్పి నీటితోతడిపి పూడ్చినయెడలకూడ ఎరువు సిద్ధమగును. కాని ఇది సిద్ధమగుటకొక సంవత్సరకాలముపట్టును.

3 వ విధాయకము

పైవిధముగనే సున్నము బూడిదకు బదులుగా గడ్డిగాదరము మధ్యమధ్య పరచుచు నీటిచే నింపుటకుమారుపశువులమూత్రము [పంచితము] తో నింపి మట్టిచేపూడ్చివేసినను ఆదేకాలమున కు సిద్ధమగును.

౪ వ విధానము

గోతిలోనిట్లే ఎముకల పొడిచేసినం గంధకద్రావకముతో తడిపినయెడల యుచరకాలములోనే సిద్ధమగును. కాని గంధకద్రావకముతోతడిపి వాడుట భరింపరానివిగామండును. ఆపాయకరమైనపని.

[ఇకముందు వాడువిధము సూచింపబడును]

నోటు – దయతో పాఠకులు తెక్కవిశేష వ్యవసాయ విషయములను వైద్యవిషయములను గోలకొండపత్రికను ప్రత్యేకశ్రద్ధగా వనలోకించగలందులకై సూచన

౧౬ వ పేజి తరువాయి

విలయమయ్యెను చక్రవర్తివలె జీవితమును సాగించుచుండినవాడు సామాన్యవ్యక్తి జీవితమునారంభించెను పట్టువస్త్రములు బోయి, ఖద్దరు ధరించెను. అన్నపానీయములులేక పరితపించెను జీవితమునందు ఇక్కడనక్కడ పదిసంవత్సరములు కారాగారములోనే గడిపెను. ఇంతటివలవంతలు పేతవలపాలగుటకు మాత్రిదేశభక్తియేగదా? ఎ బి సి డీలు నేర్చుకొనినంతమాత్రమున హ్యాటు సూటు బూటు, టై స్పెక్టకల్సు ఆదర్శప్రాయమగుచుండ, విదేశీయుల సాంప్రదాయముల జక్కగ్రహించి విదేశములలో ఉన్నతవిద్యబడసి విదేశీయులతో స్నేహ మెంచ్చి అంతటి జీవనయాత్రను వదలి పర్వసుఖములత్యజించుటకు దేశభక్తి దేశస్వాతంత్ర్యోద్యమము కదా కారణము.

వీరిజీవితమందలి రహస్యములివియైయుండును కృషికి జంకరు ఉత్సాహమును గోలుపోరు ఆడంబరత్వము అసలే తెలియదు. ఆరంభశూరుడుగాక అంతమువరకుశూరుడు. విరాడంబరజీవి– దేశసేవాసక్తిమెండు– త్యాగి– ప్రతిక్రియలో సత్యముకలదు– ఎల్లరలితనికి సమానులు–సర్వమతములయెడ సమభావదృష్టి కలిగినవాడు– పక్షపాతము నెరుంగడు– మారదృష్టి పరిస్థితులగమనించి గ్రహింపగలడు– ప్రస్తుతము వీరివయస్సు ౪౭ సంవత్సరములు– వీరియందు ప్రతిభారతీయుని కు గౌరవము. వీరి యుపన్యాసములు మానవమానములను రాజకీయరంగములను మార్పుచేయగలవు– వీరి యాదర్శప్రాయమగు జీవితము మానవుని ప్రోత్సహించవచ్చును–

గాంధిమహాత్ముడు జవహర్లాలుగారినిగూర్చి యిట్లువ్రాయిరి "పరాక్రమమునందు వీరినిమించినవారలెవరు దేశభక్తిపైనదే వీరిలో పరాక్రమశాలిశక్తియును విద్యాధికుని సాధుశీలత్వమును గలదు ఇదియొక స్ఫటికమువలె అత్యాదిపవిత్రమైనది సత్యమునందు వీరికిగ్రుడ్డిప్రేమకలదు ఇందు సంశయమువలదు లోపములేనిధీరుడు భారతజాతి వీరిహస్తములో సురక్షితముగానుండ గలదు–" అంతియగాక యిటీవల వ్రాయబడిన యభిప్రాయము "నేను దేశమాత గౌరవమునకై ఊరిబల్లనెక్కుటను సంశయింపను–జవహర్లాలు జైలులోలేడనిన అతడెందులకు భయపడినాడు అతడు జైలుకుబోవుటకు మాత్రమే గదు మందహాసముతో ఊరి బల్ల నెక్కుటకు సమర్థుడే"



ఆడదెయ్యాలు

తరుచుగా విశ్వాసవంతులు స్త్రీలను దెయ్యాలు పట్టుకొనుచుండును నడుస్తూ నడుస్తూ వుండగా క్రిందపడవేయును కాళ్లు చేతులు బిగుసుకొనిపోవును నోటిమాటలేకుండా జేసి వెర్రిమాటలతో గ్రుడ్లు త్రిప్పుచుండును ఒకమాటు నవ్వించును ఒకమాటుయేడ్పించును ఒకమాటు ఉరికట్టుకొనును ఒకప్పుడు బట్టవిప్పుకొని చచ్చిపోయెదనని బావికి వెరువును పరుగెత్తించును ఒకమాటుపాటలుపాడించును మరొకమాటు మాటలేకుండ కోటమంచిలో పడుచుండును అన్నంనెవరుడా చేయును యీ లక్షణములు చి కొందరు భూతవైద్యులు మార్పు కాకిసాస్త్ర మందురు మనకొందరు కొట్టచేతులు కొట్టుకొనుటచే వాతమందురు ఇంగ్లీషు డాక్టర్లు హిస్టీరియా అందురు భూతవైద్యులు దెయ్యమ ఎరువుం త్రము బాణామతి ప్రయోగమందురు యెవరేమన్నను మేము మాత్రం యేదీకాదు కాని డాక్టర్లు మందులిచ్చిగాని మంత్రవేత్తలు రక్షరేకులు కట్టిగాని కుదర్చలేనిమైలక్షణములుగల దెయ్యములను 3 రోజులలో షేమము కుదర్చగలమని గ్యారంటీ చెప్పుచున్నాము. వచ్చుముగా వచ్చినగాని కుదరదు లేదా [illegible]చార్జీలుకగ్గినాలు పంపితే యెంతదూరమైనవచ్చి కుదిర్చి ఇచ్చెదము కుదిరినతర్వాతే ౧౧౭ పుచ్చుకొనెదము వివరములు కావలసివారు యీక్రింది వారికి వ్రాయండి

డాక్టరు రత్నం బ్రదర్సు, సంధ్యాశ్రీ చికిత్సాలయము,

౫౫౫ వి. మలకపేట, హైదరాబాదు

మాతృభాషా [illegible] జననము
కన్న భారతీయ [illegible]
[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD DECCAN

The First Telugu Bi Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam s Dominions

వర్తకులకు
నిజాం రాష్ట్రములోని జిల్లాలలోని గ్రంథాలయాలలో మీ వర్తక వృద్ధికి సాధనము గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol 11 | **Thursday 21—1—1937** | **No. 70**

శ్రీమతి [illegible] జీవితచరిత్రమువలెగాక సామాన్య జనులంత విచారింపకుండురు. రాజకీయరంగము [illegible] గొంత గాకున్నను గౌరవమైనను జయించిన ప్రతిష్ఠ పండిత మోతీలాలు నెహ్రూగారి [illegible] మోతీలాలు నెహ్రూ మహాశయుడు అలహాబాదు హైకోర్టునందలి సుప్రసిద్ధ న్యాయవాదులలో నొకరైయుండిరి. దేశభక్తిగలిగి దేశమాత గౌరవమును [illegible] సాధునుద్యమముతో జీవయాత్రను ముగించిరి. వీరి మానసమునందు దేశసేవాసక్తి ప్రవృద్ధమైయుండియే [illegible] చుచుండెను. భారతదేశము అన్యులకులోబడి దాస్యశృంఖలములధరించియుండ, వేలవేలు [illegible] దాయముగల న్యాయవాదవృత్తి, వీరికెటువంటి చిరకాలము [illegible] త్రోసివేయబడెను. దేశమాతను ధరించుటకు, ప్రజాహిత తత్పరతతో [illegible] తోచక, రాజకీయరంగమును ప్రవేశించెను. అప్పటినుండి మోతీలాల్ నెహ్రూగారు దేశమాత స్వాతంత్ర్యమునెట్లు సాధించుట యనుప్రశ్నలోనే మునిగియుండి, కారాగారములకేగి, [illegible] వించి, వివిధకష్టసంకటములపాలై, చివరకు దేశమాతకై తనప్రాణమును బలియర్పించి, భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రయందు పేరుగాంచి, ధన్యులయ్యెను.

వీరి ఏకపుత్రుడే పండితజవహర్లాలు నెహ్రూగారు—ఈయన పరాక్రమశాలియగు సాహసికుడు, క్రీ.శ. ౧౮౮౯లో, అలహాబాదులోని మీరుగంజ్ వీధిలో జనియించి, ఖ్యాతిగాంచిరి. వీరివిద్యాభ్యాసము, శిక్షణము ఆంగ్లేయవిధానములో జరిగెను. అయిదుసంవత్సరముల ప్రాయమునుండి ఆంగ్లేయగురువులు నియమింపబడిరి. పదునొకండు సంవత్సరముల వరకు నెహ్రూపండితుడు వీరిచెంతనే విద్య నభ్యసించి, క్రీ.శ. ౧౯౦౫లో వీరు తమజనకునితో సహా, [illegible]. మోతీలాలు నెహ్రూగారు మొదటనుండియు తమపుత్రుని ఆరోగ్యమునందు ప్రత్యేక శ్రద్ధ గలిగియుండెను. క్రీ.శ. ౧౯౦౦లో [illegible] సాంఘికజీవితమునందు [illegible] నియమింపబడెను. నెహ్రూపండితునకు సైతము, సర్వమతసోదరులయెడ సమతాదృష్టి, ప్రతిమానవునియెడ నిష్కపటప్రేమ స్నేహము సానుభూతియు, [illegible] మొదలగు గుణములలవడెను.

క్రీ.శ. ౧౯౦౫లో పిమ్మట జననీజనకులతో ఇంగ్లాండునకు బోయిరి. వీరచ్చట ప్రసిద్ధమైన [illegible] (Harro)ను ప్రవేశించి, క్రీ.శ. ౧౯౦౭లో సంస్క్రేన్స్ పరీక్షలో [illegible] నుత్తీర్ణులైరి. ఉన్నతవిద్య కేంబ్రిడ్జిలోని ట్రినిటి కళాశాలలో జదివిరి. ఆట్టి కళాశాలలో గొప్పగొప్పవారికే గాని ప్రవేశము లభించుట సాధ్యము కాదు. అట్టి [illegible] ప్రవేశించి, మంచి [illegible] క్రీ.శ. ౧౯౧౦లో ఎం.ఎ., బారిస్టర్-ఎట్-లా పట్టములను బొంది, కళాశాలను విడిచి, [illegible] దేశములందు సంచరించి, భారతదేశమునకు మరలివచ్చిరి. అందు [illegible] ప్రపంచమందలి [illegible] వీరిని స్వాగతము నొసగి, రాజకీయరంగమును ప్రవేశించినవ్యక్తి గాదు, ఇంతటి విద్యావంతుడును [illegible] రాజ్యాంగవిధానములలో జోక్యము కలిగించుకొన్న మహాశయుడు. అనంతరము నెహ్రూపండితుడు [illegible]

పండిత జవహర్లాలు

వ్యాసకర్త—

కొండపాక కనకయ్య

హాబాదు హైకోర్టులోనే న్యాయవాదివృత్తిని సాగించెను. క్రీ.శ. ౧౯౨౦వరకు వీరీవృత్తిలో నుండినను, రెండవవైపు ప్రజాహితకార్యముల ను, రాజకీయోద్యమమును త్రోసిపుచ్చినవారు కారు. పండితుడు చివరకావృత్తికి స్వస్తిజెప్పి రాజకీయములలో ప్రవేశించెను. అయితేయిది కలియుగము; ఆపదులో యిరువదవశతాబ్దము; ఈప్రపంచములో [illegible] గడింపవలయునని ప్రయత్నించును. ఈయుద్దేశ్యమును సాధించుటకు కొందరు గంభీరోపన్యాసముల ప్రారంభించుదురు. కొందరు పత్రికలు ప్రకటించుదురు. కొందరుగ్రంథాలు వ్రాసెదరు. కొందరునిరాడంబర దేశభక్తులనే బిరుదమవలంబించెదరు. పత్రికలలో, సభలలో తమపేరున్న గాని సంతృప్తిలభింపదు. ఇట్లుకొందరు ధనకును దాసులు. కొందరు ప్రేమకుదాసులు, కొందరు ధనమునకుదాసులు, కొందరు ప్రజాభిప్రాయమునకుదాసులు. ఆదియునిదియునవనేల? పుట్టెడాముదముబూసుకొని బొర్లాడినా, తలక్రిందులు తపస్సుచేసినా, యశోదేవిని ఆకర్షించివలయునన్న ప్రతియుద్యమమునందు త్యాగము, సత్యము. లేకపోయిన, కృషియంతయుబూడిదలోబోసిన పన్నీరగును. పైనచేర్కొనబడిన మొనైదాస్యమును దృష్టిలోనుంచుకొనకయే పైనచేర్కొనబడిన యెట్టిఆశయములను సాధింపవలయునని అభిలాషలేకయే, కేవలముప్రజాసేవకమాత్రము, రాజ్యాంగములలో ప్రవేశించిన మహావ్యక్తియిది. ఇంకొకగడించిన ప్రతిభ అభిలషించినదిగాదు.

క్రీ.శ. ౧౯౧౬లో ఢిల్లీలోని ప్రఖ్యాతకాశ్మీరకుటుంబములోని జవహర్ మల్ కౌల్ యొక్క పుత్రిక కమలానెహ్రూతో వీరివివాహము జరిగెను. క్రీ.శ. ౧౯౧౭లో ఇందిరయను పుత్రిక కలిగెను. ప్రస్తుతమామె స్విజర్లాండుదేశములో జదువుచున్నది. వివాహానంతరము నెహ్రూపండితుని జీవితము ఆనందవిలాసములందు గడచుచుండెను. జీవితసౌకర్యములలోనే కొరతయులేకుండెను. ఆట్టిఆనందసాగర తరంగములందు నోలలాడుచుండిన పండితుడు భారతదారిద్ర్యము, హృదయపరితాపము, దుర్భరవేదన, దీనవిమోచనమెట్లు గ్రహింపగలిగెనో! సంసారమును ద్రోసివైచి, దేశాభ్యుదయమునకై సర్వస్వత్యాగము నవలంభించిన మహాత్మాబుద్ధునివలెను. వీరిభార్య కమలానెహ్రూసైతము పతిభక్తి గలిగియున్నభార్య. ప్రజాహితకార్యములందీమె తనభర్తకంటె తీసిపోదు. ఉత్సాహము నుజేసార్చెను. కఠినపరిస్థితుల నెదుర్కొనెను. చివరకు యీపురుషుల కష్టములసహింపలేక సహించి, ఆరోగ్యమునుబోగొట్టుకొని, వ్యాధిచే క్రీ.శ. ౧౯౩౬లో జర్మనీలో పరమపదమునొందెను.

ఆయినను నెహ్రూ పండితుడు రాజ్యాంగవ్యవహారము [illegible] లేదు.

నిజముగ వీ క్రీ.శ. ౧౯౧౯లో రాజకీయములలో ప్రవేశించిరి. అప్పుడు వీరివయస్సు ఇరువదిమూడు సంవత్సరములుండెను. [illegible] చాముర్ధవము నేమి గడించియుందురు? నిర్మాణాత్మక [illegible] [Ui and d n] నేమి గ్రహించియుందురు. [illegible] పూర్వానుభవము [D i g i pe ence] అనునది లేని సామాన్యుడుగాని [illegible] ఈ ఇరువది సంవత్సరములలో వరకు



జేసినదేశసేవ సంక్షిప్త వ్యాసములో చేర్చుట కొంతవరకుసాధ్యమే. అయినను అతనిజీవిత చరిత్రయందలి ముఖ్యఘట్టముల నిటచేర్చుటకు సాహసించుచున్నాము.

క్రీ.శ. ౧౯౧౬లో భారతదేశములో నిజముగ అన్నిటికంటెగొప్పదగు దేశీయకాంగ్రెసుయొక్క సభ్యులయ్యెను ౧౯౧౮లో ఖ్యాతిప్రఖ్యాత ప్రజానాయకుడగు గోఖ్లేలు [illegible] కొరకై, ఏడువేల రూపాయల విరాళముల సమకూర్చెను. క్రీ.శ. ౧౯౧౦ మరియు ౧౯౨౦లలో సంయుక్తరాష్ట్రపు, రైతునుద్ధరించుటకు యుద్యమము నారంభించెను. న్యాయవాదవృత్తి [illegible] కాలములోనే మహాత్మాగాంధిని [illegible] క్రీ.శ. ౧౯౨౧లో ఆంగ్లేయ ప్రభుత్వము [illegible] ప్రజాసేవకు దగ్గమునకు ఆరునెలల కారాగారశిక్ష విధించెను. కొన్నివారములతర్వాత [illegible] ముక్తులైరి. ౧౯౨౨లో మరల పదునెనిమిదినెలల శిక్షయయ్యెను ౧౯౨౩లో విడుదలబొందిరి, అప్పుడుపంజాబులోని సిక్కులపై నాభరాష్ట్రములో, [illegible] సంఘటన్ జేసిన [illegible] పండితుడు [illegible]

యులు చేరను [illegible] ప్రభుత్వము వీరిప్రవేశమును నిషేధించెను అయినను అత్యుత్సాహముతో నాభరాష్ట్రమున ప్రవేశించి అచ్చటవీరు బంధింపబడిరి- అభియోగానంతరము రెండున్నర సంవత్సరములశిక్ష జరిగి రాజాజ్ఞచే త్వరగా విడుదలబొందిరి- క్రీ.శ. ౧౯౨౬లో వీరిభార్యపైన మదహారి [illegible] వ్యాధిచే బాధపడుచుండ నెహ్రూపండితుడు వీరిని స్విజర్లాండునకు గొనిపోయిరి క్రీ.శ. ౧౯౨౭లో అచ్చటినుండి రష్యాప్రభుత్వము వీరిని ఆహ్వానించెను. వీరు రష్యాకుబోయిరి రష్యనులవీరిని గౌరవించిన విధానము [illegible] యుటసాధ్యము అచ్చటినుండి మరల నెహ్రూగారు రష్యాపరిస్థితులపై నొకపుస్తకమును ప్రకటించిరి- ౧౯౨౬ను డి ౧౯౨౮వరకు భారతదేశ వివిధజాతీయోద్యమ సంఘములకధ్యక్షులుగా నెన్నుకొనబడిరి [illegible] ౧౯౨౯లో లాహోరులో జరిగిన వత్సరకాంగ్రెసు మహాసభకు అధ్యక్షులుగా నియమింపబడిరి-ఈ గౌరవమునుబడసిన మహాశయుల సంఖ్య [illegible] దేశీయుల ఆశ [illegible] వసాన మీఅధ్యక్షపదవి ఏప్రెలు ౧౯౩౦లో ప్రభుత్వము వీరిని మరల [illegible] కారాగారములో [illegible] ౧౯౩౦ అక్టోబరు [illegible] విడుదలయైరి ఏడుదినములమాత్రము [illegible] ౧౯ అక్టోబరు [illegible] కారాగారశిక్ష విధించిరి [illegible] సంవత్సరములశిక్ష విధింపబడెను [illegible] మరల [illegible] ౧౯౩౩ అగస్టు ౩౦లో వీరితల్లి జబ్బుపడెను అందుచే తల్లి చికిత్సనవకై [illegible] ౧౯౩౪ [illegible] వీరు [illegible] భూకంపబాధితు [illegible] బాబు రాజేంద్రప్రసాదుగారితో మహాసాభార [illegible] దేశసేవా [illegible] విహారమును [illegible] మూడుతడవలు శిక్ష కారాగారవాసులైరి అప్పుడు కమలానెహ్రూ ఆరోగ్యము చెడిపోయెను ఒకవైపు కారాగారము రెండవవైపు భార్యజబ్బు అగస్టు ౧౯౩౪లో కమలానెహ్రూ మరి [illegible] దుర్భరము [illegible] బడిరి భార్యను జర్మనీకి [illegible] [illegible] నెహ్రూగారి [illegible] మాదక [illegible] నెహ్రూగారు విడుదలైరి [illegible] విమానముచే జర్మనీ బోయి [illegible] లో శ్రీమతి కమల మరణించెను వీరు జర్మనీలోనుండగనే భారతీయులు [illegible] మరల కాంగ్రెసు అధ్యక్షపదవి [illegible] హిందూదేశమునకు మరలి [illegible] కాంగ్రెసు అధ్యక్షపదవి [illegible] తయుగాక [illegible] జరిగిన ఫయిజుపూర కాంగ్రెసు మహాసభకు [illegible] అధ్యక్షులుగా నియమింపబడిరి.

ఈ [illegible] వత్సరములలో [illegible] జవహర్లాలు నెహ్రూగారెట్టి [illegible] నెదుర్కొనారను విషయము పైజీవయాత్రయందు [illegible] గ్రహించిన [illegible] దవిలాసునితో [illegible] శ్రేయస్సాధనమును వీరివాగ్వ్యయము [illegible]

[illegible] మాట్లుత

Printed and Publishea by G, Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad, Editor K Balakrishna Reddy